19 వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

సోమవారం 15 డిసెంబర్ 2025 పేజీలు 8







## గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్నీ రకాలుగా అండగా ఉంటుంది

- పంచాయతీల అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తాం
- కొత్త సర్పంచ్‌లు అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగాలి
- ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి వెల్లడి

**తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 14)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం పూర్తిగా కట్టుబడి ఉన్నదని, గ్రామాల అభివృద్దే ధ్యేయం గా కొత్త గ్రామ పంచాయతీల పాలక వర్గాలు ముందుకు సాగాలి అని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు నియోజకవర్గం యాలల మండలం లో మేజర్ గ్రామ పంచాయతీ ఐన కొకట్ గ్రామ పంచాయతీ గ్రామ సర్పంచ్. ఆ గ్రామ పెద్దలతో పాటు వివిధ గ్రామాలకు చెందిన నూతన సర్పంచ్ లు ఆదివారం నాడు మహేందర్ రెడ్డి ని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం నూతన సర్పంచ్ లు. ఉప సర్పంచ్ లు, మెంబర్స్ కృషి చేయాలి

మిగతా 2లో

# ఓటెత్తారు..!



- జిల్లాలో మలి విడత పంచాయితీ ఎన్నికలు ప్రశాంతం
- 85.3 శాతం పోలింగ్ నమోదు, అత్యధికంగా ఆమనగల్లులో 90.21 శాతం నమోదు
- ఏడు మండలాల్లో 227883 ఓటర్లకు 194375 ఓట్లు పోలింగ్
- ఉదయం చలికి కాస్త మందకొడిగా సాగిన ఓటింగ్, 9 తర్వాత పుంచుకున్న వేగం
- క్యూలో బారులు తీరిన ఓటర్లు, పోలింగ్ ముగినా క్యూలో ఉన్నవారికి అవకాశం
- ఓటేసిన మాజీ హోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కుటుంబ సభ్యులు




రంగారెడ్డి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 13) : జిల్లాలో రెండో విడత పోలింగ్ ప్రశాతంగా ముగిసింది. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరిగింది. కాగా ఉదయం మందకొడిగా ప్రారంభమై.. 9 గంటల తర్వాత ఓటర్లు బారులుదీరడంతో ఓటింగ్ ప్రక్రియ ఊపందుకుంది. జిల్లాలోని ఏడు మండలాల్లో మొత్తం 85.3 శాతం పోలింగ్ నమోదైంది. అత్యధికంగా ఆమనగల్లులో 90.21 శాతం పోలింగ్ నమోదైంది. పోలింగ్ నిర్వహించిన అన్ని మండలాల్లో 80 శాతానికి పైగా

మిగతా 2లో




### నాగిల్ల గ్రామాభివృద్ధిలో నాటి నుండి నేటి వరకు నరేందర్‌రెడ్డిదే

# కీలక భూమిక

- సర్పంచ్‌గా, కాంగ్రెస్ నేతగా లక్షల రూపాయలతో ఉమ్మడి నాగిల్ల పరిధిలో రహదారులు, అండర్‌డ్రైనేజీ, సిసిరోడ్లు నిర్మాణం
- పుట్టి పెరిగిన స్వగ్రామంపై మమకారం.. పేదల అభ్యన్నతికై ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, పశువైద్యశాల భవనాలకు సొంత భూమిని విరాళంగా ఇచ్చిన కాంగ్రెస్ నేత నరేందర్‌రెడ్డి
- పదవీకాంక్షను వీడి కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపును తన గెలుపుగా భావించే నరేందర్‌రెడ్డి ఈ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థినీ పాలకూర్ల స్వప్నగౌడ్ విజయానికి అవిశ్రాంత కృషి

2 లో

# ఎల్‌పీజీ సరఫరాలో అక్రమ వసూళ్లు

- మేడ్చల్ జిల్లాలో భారీ మోసం..!
- గ్యాస్ డీలర్లపై కఠిన చర్యలు తీసుకోరా..!
- గ్యాస్ వినియోగ దారుల ఆగ్రహం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్, 14):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఎల్‌పీజీ (లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్) సిలిండర్ హోం డెలివరీ పేరుతో అనుమతుల్లేని అదనపు చార్జీలు వసూలు చేస్తూ గ్యాస్ డీలర్లు వినియోగదారులపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఒక్కో సిలిండర్‌పై రూ.50 నుంచి రూ.100 వరకు అక్రమంగా వసూలు చేయడంతో పేద, మధ్యతరగతి కుటుంబాల జేబులు గుల్ల అవుతున్నాయని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో సుమారు మొత్తం 14,37,400 ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో**

- సింగిల్ కనెక్షన్లు - 5,10,000,
- డబుల్ కనెక్షన్లు - 8,52,000,
- దీపం పథకం కింద - 70,000,
- ఉజ్వల పథకం కింద - 7,000,
- సీఎస్సార్ కింద - 3,400

కనెక్షన్లు ఉన్నాయి.




జిల్లాలో ఇండియన్ గ్యాస్ (ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్-ఐఓసీ), భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం వంటి ప్రభుత్వ రంగ సంస్థలకు చెందిన లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ (ఎల్‌పీజీ) ఏజెన్సీలు వినియోగదారులకు సేవలందిస్తున్నాయి.

ఈ అక్రమ వసూళ్లపై మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర గ్రామానికి చెందిన గృహిణి రాలైన కవిత తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "మేము సుమారు 45 రోజులకు ఒక సిలిండర్ వినియోగిస్తాం. అంటే సంవత్సరానికి సగటున ఎనిమిది సిలిండర్లు అవసరం అవుతాయి. ఒక్కో సిలిండర్‌పై రూ.50 నుంచి రూ.100 వరకు అదనంగా వసూలు చేస్తే, మా లాంటి పేద కుటుంబాల నుంచి ఏడాదికి ఎంత మేరకు దోపిడీ జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. ఈ అక్రమ వసూళ్లు నిన్న మొన్నటి విషయం కాదు ఎన్నో రోజులుగా కొనసాగుతున్నాయి" అని ఆమె తెలిపారు.



ఈ విషయమై గ్యాస్ సరఫరాదారులను ప్రశ్నించగా, "మాకు ఏమి సంబంధం లేదు. ఏజెన్సీ వాళ్లు

మిగతా 2లో

**జిల్లా పౌర సరఫరా అధికారి శ్రీనివాస్ రెడ్డి వివరణ:**

ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరా అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,.. "ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ హోం డెలివరీకి అదనపు చార్జీలు వసూలు చేయడం పూర్తిగా నిషేధం. అనుమతుల్లేని వసూళ్లు చట్టవిరుద్ధం. ఇలాంటి ఫిర్యాదులు అందితే సంబంధిత గ్యాస్ ఏజెన్సీలు, డీలర్లపై ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. అవసరమైతే లైసెన్స్ రద్దు వరకు కూడా చర్యలు తప్పవు" అని స్పష్టం చేశారు. వినియోగదారులు ధైర్యంగా ఫిర్యాదు చేయాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన భరోసా ఇచ్చారు. వినియోగదారుల ఫిర్యాదుల కోసం సంప్రదించవలసిన ఫోన్ నంబర్: 80083 01518



# ఓటెత్తారు...!



**మొదటిపేజీ తరువాయి...**

పోలింగ్ శాతం నమోదైంది. పోలింగ్ సమయం ముగిసిన తర్వాత క్యూలో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. ఉదయం చలి తీవ్రతతో ఓటర్లు పెద్దగా బయటకు రాలేదు. ఆ తర్వాత బారులు తీరడంతో ఓటింగ్ శాతం పెరిగింది. వృద్ధులు, దివ్యాంగుల కోసం వీల్‌చైర్లు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సిబ్బందికి మౌళిక సదుపాయాలను కల్పించారు.

**165 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు**

రెండో విడతలో చేవెళ్ల, కందుకూరు డివిజన్‌లోని 178 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా 13 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మొయినాబాద్ మండలం మినహా మిగతా ఆరు మండలాల్లో మొత్తం 13 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం కాగా అందులో ఎనమిది సర్పంచ్ స్థానాలతో పాటు వార్డు సభ్యులు మొత్తం ఏకగ్రీవం అయ్యాయి. ఉప సర్పంచ్, సర్పం చ్ ఎన్నిక కూడా పూర్తి చేశారు. మిగిలిన 165 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. అలాగే 1540వార్డు స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా 232 వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 1306 వార్డు స్థానాలకు ఎన్నికలు జరిగాయి.

**ప్రశాతంగా ముగిసిన పోలింగ్**

రెండో విడత పోలింగ్ ప్రశాతంగా ముగిసింది. 2,003 మంది పీవోలు, 2,588 మంది ఓపీవోలు, 55 మంది జోనల్ అధికారులు, 21 మంది ఎఫ్ఎస్టీలు, మరో 21 మంది ఎస్ఎస్టీలు, ఫేస్-2లో స్టేజ్-1 అధికారులు 70 మంది, సేజీ-2లో 230 మంది అధికారులు విధుల్లో పాల్గొన్నారు. అలాగే 21 మంది మండల స్థాయి పర్యవేక్షకులు, 22 మంది ఎసీసీసీ బృందం సభ్యులు విధులు నిర్వర్తించారు. అలాగే వ్యయ బృందాలు, (ఏఈవోలు) 21 మంది ఎన్నికల విధులు పకడ్బందీగా నిర్వహించారు. సున్నితమైన పోలింగ్ స్టేషన్లకు 35 మంది మైక్రో అబ్జర్వర్లు, 30



పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ నిర్వహించారు.

**ఓటు వేసిన ప్రముఖులు..**

రెండో విడత ఎన్నికల్లో వివిధ పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. చేవెళ్ల మండలం కౌకుంట్ల గ్రామంలో మాజీ హోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే చేవెళ్ల మండలం గొల్లపల్లి పంచాయతీలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వేటు వేశారు.

**పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి**

పంచాయతీ ఎన్నికల ప్రక్రియను ఆదివారం జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి పరిశీలించారు. చేవెళ్ల రెవెన్యూ డివిజన్‌లోని ముడిమ్యాల, పోతుగల్, షాబాద్, సర్ధార్‌నగర్, మొయినాబాద్ మండలం కనకమామిడి, కేతిరెడ్డిపల్లి, గ్రామాల్లో పోలింగ్ విధానాన్ని పరిశీలించారు. ఓటరు జాబితా ప్రకారం ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలని, ఎలాంటి తప్పిదాలు జరగకుండా విధులు నిర్వహించాలని ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. పోలింగ్ నిర్వహణ, ఏర్పాట్లనుపరిశీలించి సిబ్బందికి తగు సూచలను చేశారు. పోలింగ్ స్టేషన్ ఆవరణంలో పోటీలో ఉన్న సర్పంచ్, వార్డు సభ్యుల జాబితాను పరిశీలించారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం వివరాలను ఎప్పటికప్పుడు నిర్ధేశిత ఫార్మాట్ లో నమోదుచేయాలని స్టేజ్-2 రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. మధ్యాహ్నం ఒంటి గంటలోపు పోలింగ్ కేంద్రం ఆవరణంలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న వారందిరికి ఓటు వేసేందుకు అవకాశం కల్పించనున్నట్లు చెప్పారు. ఒంటి గంట తర్వాత ఎట్టి పరిస్థితితుల్లో అనుమతించొద్దని ఆదేశించారు. మధ్యాహ్నం 2 గంటలకు కౌటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని పోలింగ్ కేంద్రాల్లోన్నికల విధులు నిర్వహిస్తున్న ఎన్నికల అధికారులను ఆదేశించారు. ముందస్తుగా వార్డు సభ్యులకు సంబంధించిన ఒట్లు లెక్కించిన తర్వాత సర్పంచ్ ఓట్లు లెక్కించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కలెక్టర్ వెంట చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ, మొయినాబాద్ తహసీల్దారు గౌతం, తదితరులు ఉన్నారు.

| మండలం | పురుషులు | మహిళలు | ఇతరులు | మొత్తం | పోలైన ఓట్లు | శాతం |
|---|---|---|---|---|---|---|
| ఆమనగల్లు | 7401 | 7311 | 0 | 14712 | 13272 | 90.21 |
| చేవెళ్ల | 16439 | 16363 | 1 | 32803 | 27263 | 83.11 |
| కడ్తాల్ | 16103 | 15339 | 2 | 31444 | 27272 | 86.73 |
| మొయినాబాద్ | 15280 | 14969 | 1 | 30250 | 25444 | 84.11 |
| షాబాద్ | 23764 | 23662 | 1 | 47427 | 38995 | 82.22 |
| శంకర్‌పల్లి | 18449 | 17536 | 0 | 34700 | 29833 | 85.97 |
| తలకొండపల్లి | 18449 | 18098 | 0 | 36547 | 32296 | 88.37 |
| మొత్తం | 114600 | 113278 | 5 | 227883 | 194375 | 85.3 |

**పోలింగ్ శాతం నమోదు ఇలా..**

ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. జిల్లాలోని 7 మండలాల్లో కలుపుకుని ఉదయం 9 గంటలకు 22.63 శాతం నమోదైంది, అలాగే 11 గంటలకు 54.33 శాతం పోలింగ్ నమోదు కాగా ఒంటి గంట వరకు 81.76 శాతం నమోదైంది. ఎన్నికలు ముగిసే వరకు 85.3 శాతం పోలింగ్ నమోదైంది.

## కూతురు ఓటేసి.. కుప్పకూలిన తండ్రి



ఎన్నికల్లో వార్డు సభ్యురాలిగా బరిలో ఉన్న తన కూతురికి ఓటేసి ఓ తండ్రి కుప్పకూలాడు. చేవెళ్ల మండలం ఆలూరు గ్రామ పంచాయతీలోని 14 వార్డులో రాములమ్మ వార్డు సభ్యురాలుగా పోటీలో ఉంది. తన కూతురుకు ఓటేయాలని తపనతో తండ్రి బుచ్చయ్య (70) పోలింగ్ కేంద్రానికి చేరుకుని ఓటు వేశాడు. తిరిగి వచ్చే క్రమంలో కుప్పకూలి పడిపోయాడు. వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తండ్రి మృతితో 14 వార్డులో విషాదం మిగిల్చింది.

# ఎల్పీజీ సరఫరాలో అక్రమ వసూళ్లు

**మొదటిపేజీ తరువాయి...**

అడగమంటే వారి సూచనల మేరకే వసూలు చేస్తున్నాం" అని సమాధానం ఇస్తున్నారని కవిత పేర్కొన్నారు. అంతేకాదు, "కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు అందరికీ మామూళ్ల రూపంలో ఇవ్వాల్సి ఉంటుందని, మా పేర్లు బయట చెప్పొద్దని వారు చెప్పారు" అని ఆమె వెల్లడించారు. ఈ ఆరోపణలు నిజమే కావొచ్చని పలువురు సాధారణ వినియోగదారులు కూడా అనుమానం వ్యక్తం చేస్తున్నారు.సగటున రెండు నెలలకు ఒకసారి సిలిండర్ వినియోగించే ప్రతి వినియోగదారుడి నుంచి కనీసం రూ.50 అదనంగా వసూలు చేసినా, ఒక్కసారి సరఫరాకే జిల్లాలో కోట్ల రూపాయల మేర అక్రమ వసూళ్లు జరుగుతున్నట్లు అంచనా. ఈ విధంగా నెలనెలా వినియోగదారులపై భారం పెరుగుతోందని తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి.మరోవైపు, రాష్ట్ర ప్రభుత్వం గ్యాస్ సబ్సిడీ ఇస్తామని ప్రకటించినప్పటికీ, అది ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అందడం లేదని వినియోగదారులు వాపోతున్నారు. సబ్సిడీ లేకపోవడం ఒకవైపు, అక్రమ అదనపు చార్జీలు మరోవైపు తమపై ద్విగుణ భారం మోపుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల జిల్లా అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో గ్యాస్ డీలర్లు, జిల్లా పౌర సరఫరాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వినియోగదారుల నుంచి అక్రమ వసూళ్లు చేస్తే ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్, ధరల పర్యవేక్షణ కమిటీ నిబంధనలు ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టంగా హెచ్చరించారు. అయినప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితి మారకపోవడం గమనార్హంగా మారింది.

## గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్నీ రకాలుగా అండగా ఉంటుంది



**మొదటిపేజీ తరువాయి...**

అని అన్నారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కి అన్నీ రకాలుగా నిధులు ఇస్తూ అండగా ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ రాజేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ నరేష్, మాజీ ఎంపీటీసీ ఏ. శంకర్, హనుమప్ప, మాజీ సర్పంచ్ లు శంకర్ రెడ్డి, బజారప్ప, సీనియర్ నేతలు శ్రీనివాస్ రెడ్డి, ముస్తప్ప. రామకృష్ణ రెడ్డి, వెంకటయ్య, మధుసూదన్ రెడ్డి, భీమప్ప, గ్రామ మెంబర్స్ వెంకటయ్య, భీమ్ రెడ్డి, మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా ప్రభుత్వచీఫ్ విఫ్ వారిని అభినందించారు

# నాగిల్ల గ్రామాభివృద్ధిలో నాటి నుండి నేటి వరకు నరేందర్‌రెడ్డిదే కీలక భూమిక

**మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 14):** పుట్టి పెరిగిన సొంత గ్రామంపై మమకారంతో తన వెన్నంటి వుండే నిరుపేదలు, గ్రామస్థుల అభ్యున్నతికి పరితపిస్తూ ఎనలేని ప్రజాభిమానాన్ని చురగొన్నారు మాడ్గుల మండలం నాగిల్ల గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్‌నేత బొజ్జ నరేందర్‌రెడ్డి. కరుడుగట్టిన కాంగ్రెస్‌వాదిగా మండలంలో ప్రత్యేక గుర్తింపుపొందిన ఈయన ఉమ్మడి నాగిల్ల గ్రామపంచాయతి పరిధిలోని నాగిల్లతో పాటు ప్రస్తుతం ప్రత్యేక గ్రామపంచాయతిలుగా ఏర్పాటుకాబడ్డ కాట్రగానితాండ, కొర్రతాండ, ఫిరోజ్‌నగర్ (పేట)లలో కాంగ్రెస్ మద్దతు సర్పంచ్‌లు,వార్డుసభ్యులు, ఎంపిటిసి గెలుపు వరకు అహర్నిషలు కృషిచేస్తారని నరేందర్‌రెడ్డికి పార్టీ శ్రేణుల్లో పేరుంది.ఈ క్రమంలో తన సొంత గ్రామం అభివృద్ధి చెందాలన్న తపన, ప్రజలకు ఇబ్బందులు లేకుండ చూడాలన్న ఆకాంక్షతో ముందుకు సాగే ఈయన గతంలో నాగిల్ల సర్పంచ్‌గా పనిచేసి పేద, మధ్యతరగతివర్గాల పిల్లల చదువు కొరకు గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిర్మాణానికి , అదేవిధంగా రైతులు, పశుపోశకులు, పాడిరైతుల సౌకర్యార్థం గ్రామంలో పశువైద్యశాల నిర్మాణానికి అవసరమైన స్థలాలను తన సొంత భూమిలో నుండి విరాళంగా ఇచ్చి ఉదారతను చాటుకున్నట్లు స్థానికులు కొనియాడుతున్నారు. అదేవిధంగా గ్రామసర్పంచ్‌గానే కాకుండ సీనియర్ కాంగ్రెస్ నేతగా, ప్రజాపక్షపాతిగా నాగిల్ల నుండి దొడ్లపహాడ్ రోడ్డు వరకు



మెటల్‌రోడ్డు నిర్మాణం, నాగిల్ల నుండి కాట్రగానితాండ, కొర్రతాండల రహదారి నిర్మాణం పూర్తిచేసినట్లు గ్రామస్థులు వివరించారు. అదేవిధంగా ఎలాంటి పదవులు లేకుండనే గ్రామస్థుల ఇబ్బందులు గుర్తించి 5లక్షల రూపాయల నిధులతో అంతర్గత మురుగుకాల్వ నిర్మాణం, ప్రభుత్వ పాఠశాల ఎదుట మొట్టమొదటగా తాగునీటి వాటర్‌ట్యాంక్ , విద్యార్థులకు మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణం వంటి అనేక అభివృద్ధి పనులు పూర్తిచేసి నరేందర్‌రెడ్డి స్థానికుల అభిమానం చురగొన్నట్లు పలువురు కాంగ్రెస్ నాయకులు వివరించారు. అంతేగాకుండ నాగిల్లతో పాటు మండలంలో రిజర్వేషన్ల మేరకు కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు అహర్నిషలు కృషిసల్పే ఈయన గతంలో నాగిల్ల సర్పంచ్‌గా పల్లేటి జంగయ్య, ఎంపిటిసిగా ఆపై వైస్ ఎంపిపిగా పాలకూర్ల అండాలు ఎన్నికతో పాటు గత ప్రభుత్వ హాయంలో ఎంపిటిసిగా పాలకూర్ల నారమ్మబాల్‌రాజ్‌గౌడ్ గెలుపు వరకు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి మాజీ సర్పంచ్ నరేందర్‌రెడ్డి కీలకభూమిక పోశించినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. క్రమంలో తెలంగాణ 2వ సాధారణ ఎన్నికల్లో భాగంగా ఈనెల 17న జరుగనున్న సర్పంచ్ ఎన్నికల్లో నాగిల్ల గ్రామపంచాయతి కాంగ్రెస్ మద్ధతు సర్పంచ్ అభ్యర్థినీ పాలకూర్ల స్వప్నగౌడ్, కాంగ్రెస్ ప్యానెల్ వార్డుసభ్యుల అభ్యర్థుల విజయానికి సింగిల్‌విండో డైరెక్టర్ బొజ్జ జక్పాల్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి గతకొన్ని రోజులుగా నరేందర్‌రెడ్డి ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ మద్ధతు అభ్యర్థినీ గెలిపిస్తే నాగిల్ల సమగ్రాభివృద్ధి చెందుతుందని ప్రజలకు వివరిస్తున్నారు. ఇప్పటికే కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని గ్రామానికి ఆహ్వానించి స్వప్నగౌడ్‌ను సర్పంచ్‌గా గెలిపిస్తే చేపట్టే అభివృద్ధిని తెలియజేశారు. స్వగ్రామంపై మక్కువతో.. దశాబ్ధాల కాలంగా ప్రజాశ్రేయస్సును కాంక్షించి నిస్వార్ధంగా సేవలందిస్తున్న మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నేత బొజ్జ నరేందర్‌రెడ్డిరి తామంతా వెన్నంటి ఉంటామని, ఆయన ఆకాంక్ష నెరవేరుతుందని స్థానికులు పేర్కొంటున్నారు.

**పదవులున్నా.. లేకున్నా..నాగిల్ల సమగ్రాభివృద్ధే లక్ష్యం**

దశాబ్ధాల రాజకీయ జీవితంలో తనకు పదవులున్నా లేకున్నాగాని పుట్టినపెరిగిన స్వగ్రామం నాగిల్ల సమగ్రాభివృద్ధికి శాయశక్తులా కృషిచేస్తున్నా. ఉమ్మడి నాగిల్ల గ్రామపంచాయతికి తాను సర్పంచ్‌గా పనిచేసి గ్రామాన్ని అభివృద్ధిపథంలో నడిపి ంచాము. అప్పట్లో ప్రభుత్వ పాఠశాల, పశువైద్యశాల నిర్మాణా లకు



ప్రభుత్వస్థలాలు అందుబాటులో లేకపోవడంతో గ్రామస్థు లు, పేద మధ్యతరగతివర్గాల విద్యార్థుల శ్రేయస్సును కాంక్షించి తన సొంత భూమిలో కొంతభాగం విరాళంగా ప్రభుత్వానికి అందజేశాను. గ్రామాభివృద్ధి, ప్రజలకు మంచిచేయాలన్న సంకల్పం కలిగిన వారిని సర్పంచ్‌లుగా, ఎంపిటిసిలుగా, మండలస్థాయి ప్రజాప్రజాప్రతినిధులుగా గెలిపించేందుకు తనవంతు పాత్రపోశిస్తున్నాను. ఉమ్మడి జి. పి మొదలు ప్రస్తుత గ్రామపంచాయతిల వరకు పలువురు కాంగ్రెస్ సర్పంచ్‌లు, ఎంపిటిసిలను ప్రజల ఆధరాభిమానాలతో గెలిపించుకున్నాం ఈనెల 17న జరిగే ఎన్నికలో నాగిల్ల గ్రామపంచాయతి కాంగ్రెస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థినీ పాలకూర్ల స్వప్నగౌడ్ కాంగ్రెస్ కుటుంబానికి చెందినవారు కావడంతో పాటు ఆమె సోదరి పాలకూర్ల అండాలునారాయణగౌడ్ మాడ్గుల వైస్ ఎంపిపిగా సేవలందించారు. సర్పంచ్ అభ్యర్థినీ స్వప్నగౌడ్ గెలుపుకు గ్రామస్థులంతా మద్ధతు పలుకుతున్నందుకు ఆనందంగా వుంది.

# సర్పంచ్ గా గెలిపిస్తే సయ్యద్ పల్లి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా...

● బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పల్లెమోని మంజుల శ్రీనివాస్...

పరిగి. మేజర్ న్యూస్ (డిసెంబర్ 14).ఓటు వేసి ఆదరించి గెలిపిస్తే సయ్యద్ పల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చి దిద్దుతానని పరిగి మండల పరిధిలోని సయ్యద్ పల్లి బీఆర్ ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పల్లెమోని మంజుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. సర్పంచ్‌గా ఆదరిస్తే గ్రామ సర్వతోముకాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలోని ప్రతి సమస్యను తెలుసుకున్న వ్యక్తిగా నన్ను ఆదరించి గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని ఆమె పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి నిస్వార్థంగా సేవ చేసే భాగ్యం కల్పించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి పారదర్శకంగా అందిస్తానని అన్నారు. ఆదరించి ఓటు వేసి గెలిపిస్తే గ్రామ రూపురేఖలు మారుస్తూ గ్రామంలో డ్రైనేజీలు, సీసీ రోడ్లు, సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు గ్రామ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక తయారు చేస్తానన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు వచ్చానని ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. ఈ నెల 17వ తేదీన జరిగే పంచాయతీ ఎన్నికల్లో కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.



సయ్యద్ పల్లి గ్రామ బిఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పల్లెమోని మంజుల శ్రీనివాస్.

# గ్రామానికి సేవ చేసే అవకాశం ఇవ్వండి...

●బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి..

● సర్పంచ్ అభ్యర్థి షాహినాజీ ఫాతిమా హమీద్

పూడూర్ మేజర్ న్యూస్, (డిసెంబర్ 14): మీర్జాపూర్ గ్రామ ప్రజలు తనను ఆశీర్వదించి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి షాహినాజీ ఫాతిమా హమీద్ పేర్కొన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ బ్యాటు గుర్తుకు ఓటు వేయాలని మద్దతు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒక్క అవకాశం ఇచ్చి సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి సేవ చేస్తానని తెలిపారు. గ్రామ పెద్దల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు.

సర్పంచ్‌గా తనని గెలిపిస్తే..

గ్రామానికి ఏ సమస్య తలెత్తకుండా చూస్తానని అన్నారు. గ్రామంలో తాగునీరు వీధి దీపాలు సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపడతామని తెలిపారు. గ్రామంలో ఆర్థిక వనరులు సృష్టించి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. దశలవారీగా గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. మీర్జాపూర్ గేటు నుండి ఊరు వరకు బిటి రోడ్డు



వేయడానికి ప్రయత్నం చేస్తానని తెలిపారు. రోడ్డు కిరువైపులా వీధిదీపాలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ నెల 17న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# యువత క్రీడల్లో రాణించాలి

## మ్యాడ్ లెవెల్ జెర్సీని పంపిణీ చేసిన మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బక్కాని నర్సింగరావు




కీసర,మేజర్ న్యూస్,(డిసెంబర్ 14):
యువత క్రీడా రంగాల్లో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బక్కని నర్సింగరావు పేర్కొన్నారు ఆదివారం క్రికెట్ కోచ్, టీమ్ కెప్టెన్ తాళ్ల కిరణ్ నేతృత్వంలోని పి.ఎస్.కె క్రికెట్ అకాడమీకి మ్యాడ్ 11 టీమ్ కి జెర్సీలను బక్కని నర్సింగరావు అందజేశారు. ఈ మేరకు ఆయన మ్యాడ్ 11 క్రికెట్ టీం జట్టును ప్రత్యేకంగా అభినందించి మీరు ఇలాగే క్రీడారంగంలో మరింత ఎదగాలని ఆకాంక్షించారు. యువత తలుచుకుంటే సాధ్యం కానిది ఏది లేదని మీరు ఇదే పట్టుదలతో ముందుకు సాగాలని టీంకు సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బక్కని కుమార్ (జేకే), ఏలూరు శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.



# కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి

గడిసింగాపూర్ బిఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి, మాజీ ఎంపీపీ పుల్లాకి జ్యోతి.....

పరిగి. మేజర్ న్యూస్ (డిసెంబర్ 14). సర్పంచ్‌గా తనకు కేటాయించిన కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని పరిగి మండలం గడిసింగాపూర్ గ్రామ బిఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మాజీ ఎంపీపీ పుల్లాకి జ్యోతి కోరారు. ఆదివారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..... గ్రామ ప్రజలు ఆశీర్వదించి గ్రామ సర్పంచ్ గా ఆదరిస్తే గ్రామ అభివృద్ధికి చేసి చూపిస్తామన్నారు. గతంలో పరిగి మండల ఎంపీపీగా పని చేసిన అనుభవంతో మన గ్రామ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టి అభివృద్ధిలో ఆదర్శంగా నిలబెడుతామన్నారు. సీసీ రోడ్లు, వీధిలైట్లు, సీసీ కెమెరాల ఏర్పాటు మరియు గ్రామ సమస్యలపై అవగాహన కలిగిన వ్యక్తిగా గ్రామ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు. ఈ నెల 17 న జరిగే పంచాయతీ ఎన్నికల్లో గ్రామ ప్రజలు మహిళలు యువకులు ప్రతి ఒక్కరు కూడా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. గ్రామ అభివృద్ధి కోసం కత్తెర గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.



గడిసింగాపూర్ గ్రామ బిఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పుల్లాకి జ్యోతి



# గణితంపై ఆసక్తి పెంచుతున్న అబాకస్



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 14) :** అంకెలకు భయపడే పరిస్థితిని మార్చి గణితాన్ని ఆటలాగా నేర్పించే అబాకస్ శిక్షణకు విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. ఈ క్రమంలో జోడిమెట్లలోని ఎస్ఐపీ అబాకస్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం అన్నోజిగూడలోని శివాస్ ఫంక్షన్ హాల్లో రాష్ట్ర స్థాయి రెండో రౌండ్ అబాకస్ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా అకాడమీ నిర్వాహకుడు వి.రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ అబాకస్ ద్వారా అంకగణితాన్ని సులభంగా నేర్చుకోవడంతో పాటు గణనలో వేగం, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి గణనీయంగా మెరుగుపడుతాయన్నారు. గణిత సమస్యలను వేగంగా పరిష్కరించే సాధన సామర్థ్యాలు పెరుగుతాయని తెలిపారు. మెదడుకు చురుకుదనం, సృజనాత్మకత, వ్యక్తిత్వ వికాసానికి అబాకస్ ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ పరీక్షలకు సుమారు వెయ్యి మంది విద్యార్థులు హాజరయ్యారని చెప్పారు. రెండో రౌండ్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులు మూడో రౌండ్ పరీక్షలకు ఎంపికవుతారని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు తమ గణిత నైపుణ్యాలను ప్రేక్షకుల సమక్షంలో ప్రదర్శించి ఆకట్టుకున్నారు. కార్యక్రమాన్ని ఆర్గనైజర్లు లావణ్య, మాధురి పర్యవేక్షించారు.

# కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులనే గెలిపించాలి

## పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్...



ఎన్నికల ప్రచారంలో భాగంగా జాఫర్ పల్లి గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే టిఆర్ఆర్.

**పరిగి. మేజర్ న్యూస్ (డిసెంబర్ 14)** పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాంమోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం పరిగి మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గ్రామాల్లో మూడో విడత ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల తరపున ఎమ్మెల్యే ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో బ్యాలెట్ నమునాను చూపిస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను ఆయన అభ్యర్థించారు. కాంగ్రెస్ తోనే పల్లె ప్రగతి సాధ్యమవుతుందని గ్రామాల్లో మౌలిక జరగాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా ప్రజలకు సన్న బియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కందుకూరు, మేజర్‌న్యూస్(డిసెంబర్ 14): మూడవ విడత పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సరిత కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్‌కు ఏర్పాటు చేయడంతో ఉద్యోగులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. 17 వ తేది ఎలక్షన్ విధులకు ఆర్డర్ వచ్చిన వారు మండల కేంద్రంలో ఉపయోగించుకోవాలని, ఫామ్ 14 (పోస్టల్ బ్యాలెట్ అప్లికేషన్)ఫార్మ్ 17 (డిక్లరేషన్) డ్యూటీ ఆర్డర్,ఐడి కార్డు తీసుకుని మండల పరిషత్ కార్యాలయానికి అప్లై చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.ఇట్టి సదుపాయం నేడు, రేపు వరకు అందుబాటులోఉంటుందని ఎంపీడీవో సరిత తెలిపారు. కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి నర్సింహ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# వైద్యులకు నైపుణ్యంపై శిక్షణ అవసరం : ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి






చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 14) : వైద్యులకు నైపుణ్యం, అవగాహన, శిక్షణ ఎంతో అవసరమని ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. చేవెళ్లలోని డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి జనరల్ ఆసుపత్రి, వైద్య కళాశాలలో వైద్య కళాశాల, ఇండియన్ నేషనల్ క్రిటికల్ కేర్ సొసైటి (ఐఎస్ సీసీఎం) ఆధ్వర్యంలో పీజీ విద్యార్థులకు శ్వాస్ అవగాహన, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రాణాపాయ స్థితిలో శ్వాస పెంచి ప్రాణాలను కాపాడేందుకు, అవగాహన, నైపుణ్యం, పరికరాల వినియోగం మీద వైద్యులకు శిక్షణ ఎంతో అవసరమన్నారు. వెంటిలేషన్ ఏర్పాటు ప్రక్రియ మీద సమయస్ఫూర్తిని ప్రదర్శించి పరికరాలను సరైన విధంగా ఉపయోగించే నైపుణ్యం ప్రతి వైద్యులు నిరంతరం శిక్షకులుగా అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రాణాలను కాపాడటం డాక్టర్ ప్రథమ కర్తవ్యంగా ఉండాలని, ఇది మానవాళికి ఎంతోమేలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం, మెడికల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో దీనికి అత్యంత ప్రాధాన్యతనిస్తుందన్నారు. ఇండియన్ నేషనల్ క్రిటికల్ కేర్ సోసైటి అధ్యక్ష,కార్యదర్శులు డా.శ్రీనివాస్, డా.గణేశ్యాంలు మాట్లాడుతూ....శ్వాస కార్యక్రమం ద్వారా వైద్యులకు ప్రాణాలను కాపాడే అత్యవసర పరిస్థితులకు అవసరమైన బోధన, శిక్షణ, సిమిలేషన్ బేస్ట్ ఆధారిత అనుకరణ విషయాలు తెలిసి వస్తాయన్నారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్లు చందనరెడ్డి(స్టార్ ఆసుపత్రి), శివకుమార్‌రెడ్డి(ఏఐజీ ఆసుపత్రి), బాలసుబ్రమణ్యం, డాక్టర్ శ్వేత, కళాశాల ప్రిన్సిపల్ జోయారాణి, సూపరింటెండెంట్ రామకృష్ణారెడ్డి, సీతారాంరెడ్డి, మాణిక్యరెడ్డి, అనిల్, వివిధ కళాశాలల వైద్యులు పాల్గొన్నారు.

## ఏమిరెడ్డి శారదమ్మకు మద్దతుగా భారీగా తరలివచ్చిన ప్రజలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 14): మాడ్గుల మండలం చంద్రాయన్‌పల్లి గ్రామపంచాయతి బిఆర్ఎస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థినీ ఏమిరెడ్డి శారదమ్మజైపాల్‌రెడ్డికి మద్దతుగా ఆదివారం నిర్వహించిన ర్యాలీలో గ్రామస్థులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పాల్గొన్నారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ మండలాధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి, చంద్రాయన్‌పల్లి మాజీ సర్పంచ్ కసిరెడ్డి యాదిరెడ్డి, బిఆర్ఎస్ గ్రామకమిటి అధ్యక్షులు గజ్జె వెంకటేష్‌గౌడ్, ఆ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సర్పంచ్ అభ్యర్థినీ ఏమిరెడ్డి శారదమ్మ , వార్డుసభ్యులుగా బరిలో ఉన్న బిఆర్ఎస్ మద్దతు అభ్యర్థులకు అనుకూలంగా నినాదాలు చేస్తూ గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ కొనసాగింది. అనంతరం గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ ఈనెల 17న ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు జరిగే ఎన్నికల పోలింగ్‌లో కత్తెర గుర్తుపై ఓటువేసి శారదమ్మను సర్పంచ్‌గా గెలిపించాలని ప్రజలకు విన్నపించారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులుగా పోటీలో ఉన్న అభ్యర్థులు మెండె సరితకొండల్, పడాల యాదమ్మరాములు, సూగురు మహేష్, పడాల తానయ్య, బైకని యాదమ్మరవి, మెండె మహేష్, బైకని మల్లేష్, మంగళపల్లి అంజయ్య, పడాల బాలకిష్టమ్మచరమంద, ఎల్సని రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కసిరెడ్డి యాదిరెడ్డి, బిఆర్ఎస్ గ్రామకమిటి అధ్యక్షులు గజ్జె వెంకటేష్‌గౌడ్, సీనియర్ నాయకులు పడాల తానయ్య, తిరుగుడు కొండల్, గడిగ సత్యంగౌడ్, యం.అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాడ్గులలో హోరెత్తించిన బిఆర్ఎస్, బిజెపి మద్దతు సర్పంచ్ అభ్యర్థిని ర్యాలీ

- ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, జాతీయ బీసికమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి
- ర్యాలీకి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మహిళలు, బిఆర్ఎస్, బిజెపి నాయకులు
- బిఆర్ఎస్, బిజెపి మద్దతు అభ్యర్థినీ జెల్ల అంజమ్మ యాదయ్యగౌడ్‌కు అనుకూలంగా నినాదాలు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 14): మాడ్గుల గ్రామపంచాయతిలో ఆదివారం బిఆర్ఎస్, బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ఆయా పార్టీలు బలపర్చిన సర్పంచ్ అభ్యర్థినీ జెల్ల అంజమ్మయాదయ్యగౌడ్‌కు మద్దతుగా నిర్వహించిన ర్యాలీ స్థానికంగా హోరెత్తించింది. ఈ ర్యాలీకి మహిళలు, బిఆర్ఎస్, బిజెపి నాయకులు పెద్ద సంఖ్యలో తరలిరాగా కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్, జాతీయ బీసి కమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారితో పాటు మాడ్గుల మాజీ సర్పంచ్ అంబల్ల జంగయ్యగౌడ్, సింగిల్‌విండో చైర్మన్ సూధిని తిరుమల్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్ద మాడ్గుల నుండి మండల కేంద్రంలోని గ్రామపంచాయతి కూడలి వరకు ఆయా పార్టీల శ్రేణులు, మహిళలతో నిర్వహించిన ర్యాలీలో సర్పంచ్ అభ్యర్థినీ జెల్ల అంజమ్మయాదయ్యగౌడ్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఈదమ్మ దేవాలయంలో ఆయా పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి సర్పంచ్ అభ్యర్థినీ అంజమ్మయాదయ్యగౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఇందిరాగాంధీ చౌరాస్తాలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, బిసీకమీషన్ మాజీ సభ్యులు ఆచారి మాట్లాడుతూ ఈనెల 17న జరిగే ఎన్నికలో మాడ్గుల సర్పంచ్‌గా బిఆర్ఎస్, బిజెపి మిత్రపక్షాలు బలపర్చిన అభ్యర్థినీ జెల్ల అంజమ్మయాదయ్యగౌడ్‌ను ప్రజలంతా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులుగా బరిలో ఉంటున్న అభ్యర్థులు, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపుతోనే గ్రామాల అభివృద్ధి -ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



అబ్దుల్లాపూర్ మెట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 14) : కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని.. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గండిచెరువు సర్పంచ్ అభ్యర్థి జక్కా రవీందర్ రెడ్డి ,లష్కర్ గూడ సర్పంచ్ అభ్యర్థి అల్లే ఐలయ్య యాదవ్ , అనాజ్ పూర్ సర్పంచ్ అభ్యర్థి ఏర్పుల సుశీల దానయ్య ,మజీద్ పూర్ సర్పంచ్ అభ్యర్థి మేడిపల్లి లావణ్య వెంకటేష్ గౌడ్ , జాఫర్ గూడ సర్పంచ్ అభ్యర్థి ఎర్ర వెంకటేష్ , బండరావిరాల సర్పంచ్ అభ్యర్థి బంగారి నర్సింగరావు , చిన్నరావిరాల సర్పంచ్ అభ్యర్థి పబ్బత్ బాలకిషన్ గౌడ్ , కవాడిపల్లి సర్పంచ్ అభ్యర్థి కొలను ప్రసన్న రవీందర్ రెడ్డి, బలిజగూడ సర్పంచ్ అభ్యర్థి ఉప్పు వెంకటేష్ తో పాటు పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని.. మరింత అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు అభ్యర్థులను గెలిపించుకునే బాధ్యత మీ అందరిపైన ఉందని అన్నారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. తెలంగాణ వచ్చినప్పుడు మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని.. అప్పుల పాలు చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. ప్రజా పాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందజేస్తూన్నామని మహిళలకు ఉచిత బస్సు, రైతు బంధు, సన్న బియ్యం పంపిణీ, అర్హులైన పేదలకు రేషన్ కార్డుల పంపిణీ, పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తున్నామని అన్నారు. ఇళ్లు లేని నిరుపేదలందరికీ గ్రామాల్లో ప్రభుత్వ స్థలం గుర్తించి అర్హులైన వారందరికీ ఇళ్ల పట్టాలు ఇచ్చే బాధ్యత నాదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌గా అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా

- నిత్యం ప్రజల మధ్య ఉండి సేవ చేస్తా..
- ప్రజల ఆశీస్సులతో విజయం సాధిస్తా
- బీజేపీ సర్పంచ్ అభ్యర్థి పోతర్ల సుదర్శన్ యాదవ్
- ఫుట్‌బాల్ గుర్తుపై ఓటు వేయాలి

మహేశ్వరం,మేజర్‌న్యూస్(డిసెంబరు14): మహేశ్వరం గ్రామ అభివృద్దే లక్ష్యంగా గ్రామ ప్రజలు పంచాయితీ ఎన్నికల్లో తమకు అవకాశం ఇస్తే నిస్వార్ధంగా ప్రజలకు సేవలందిస్తానని ,అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని బీజేపీ సర్పంచ్ అభ్యర్థి పోతర్ల సుదర్శన్ యాదవ్ అన్నారు. ఆదివారం ఫుట్‌బాల్ గుర్తుకే ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భగా సుదర్శన్ యాదవ్ మాట్లాడుతూ..ఊరి భవిష్యత్ కోసం తనను గెలిపిస్తే మేనిఫెస్టో హామిలను నెరవేర్చి పారదర్శకతమైన పాలన అందిస్తానని డబ్బుకు అమ్ముడుపోకుండా ఉండాలని ఓటరు మహాశయులను కోరారు.గ్రామ పంచాయితిలోని సమస్యలపై దృష్టి పెట్టి గెలిచిన వేంటనే అభివృద్ధి కమిటి వేస్తానని గ్రామ అభివృద్ధి చేస్తానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేయలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అంబేడ్కర్ ఆశయాలే సామాజిక మార్పుకు మార్గదర్శకం

● సానాల సదాశివ చారి ● బాబా సాహెబ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ముఖ్య అతిథి ● ఘనంగా 201వ జ్ఞానమాల కార్యక్రమం





**కీసర,మేజర్ న్యూస్(డిసెంబర్,14):**

కీసర మండలం అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో ప్రతి వారం నిర్వహిస్తున్న జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం 201వ వారం జ్ఞానమాల కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిహెచ్ఎంసీ కీసర నంబర్%-%1 డివిజన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సానాల సదాశివ చారి హాజరై ముందుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్ఞానమాల కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా సానాల సదాశివ చారి మాట్లాడుతూ%ూ% డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే జ్ఞానమాల కార్యక్రమం 201వ వారానికి చేరుకోవడం అభినందనీయమని అన్నారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం అంబేడ్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలు దేశానికి దిశానిర్దేశం చేశాయని గుర్తు చేశారు. ప్రపంచంలోనే భారత రాజ్యాంగం అత్యంత శక్తివంతమైనదని, సామాజిక న్యాయం, సమానత్వానికి ఇది బలమైన పునాదిగా నిలిచిందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో కీసర మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్ రెడ్డి, గోధుమకుంట గ్రామ పంచాయతీ మాజీ ఎంపీటీసీ మంచాల పెంటయ్య, మాజీ ఉప సర్పంచ్ మంచాల రాజలింగం, కీసర మండల అంబేడ్కర్ సంఘం ఉపాధ్యక్షుడు బక్కని కుమార్, సంయుక్త కార్యదర్శి గంగి సుధాకర్, కట్ట శంకరయ్య, కోశాధికారి కానుకుంట శ్యామ్ కుమార్, సీనియర్ నాయకులు చినింగని ఆనంద్ రావు, చినింగని మల్లేష్, కీసర గ్రామ పంచాయతీ మాజీ వార్డ్ సభ్యుడు శీలం మల్లేష్, గ్రామ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చినింగని బాలరాజ్, మేడ్చల్ నియోజకవర్గ జర్నలిస్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి కర్రె గణేష్, రిపోర్టర్ తుడుం బాలకృష్ణ, కీసరగుట్ట మాజీ ట్రస్ట్ బోర్డు మెంబర్ రాగుల రమేష్ ముదిరాజ్, కీసర మండల అంబేడ్కర్ సంఘం మాజీ ఉపాధ్యక్షుడు బంటు శ్రీనివాస్, నర్సంపల్లి గ్రామానికి చెందిన బండారి ఆయిలేష్, తోకటి కుమార్, ఆంజనేయులు గౌడ్, చీర్యాల గ్రామ అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు బోడ నర్సింగ్ రావు, తిమ్మాయిపల్లి గ్రామ అంబేడ్కర్ సంఘం మాజీ అధ్యక్షుడు తాళ్ళ కిరణ్, కీసర గ్రామ అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు ఎర్ర సాయిలు, పండుగ రాజలింగం ముదిరాజ్, సుమన్ బన్నీ, పట్టా మహేందర్, దానోళ్ళ అభి తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆలోచనలను తరతరాలకు చేరవేసే దిశగా జ్ఞానమాల కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా కొనసాగుతోందని పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# కార్మికులకు సామాజిక భద్రత చట్టం తీసుకురావాలి

● ఎద్దు నాగేష్ యాదవ్ ● అసంఘటిత కార్మికులకు న్యాయం చేయాల్సిన సమయం ఇదే.. ● కార్మిక నిధుల దుర్వినియోగంపై తీవ్ర విమర్శలు



శామిర్ పేట,మేజర్ న్యూస్,
మేజర్ న్యూస్ (డిసెంబర్,14):

కార్మికులకు సామాజిక భద్రత కల్పించే ప్రత్యేక చట్టాన్ని తక్షణమే తీసుకురావాలని తూముకుంట మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎద్దు నాగేష్ యాదవ్ ఆదివారం డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లాలో జరుగుతున్న రాష్ట్ర 5వ మహాసభల సందర్భంగా ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ,.. కార్మికుల సమస్యలపై ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. రాష్ట్రంలో అసంఘటిత రంగానికి చెందిన కార్మికులు కోటి మందికి పైగా ఉన్నారని, వారి భద్రత కోసం దశాబ్దాలుగా ఉద్యమాలు కొనసాగుతున్నప్పటికీ ఇప్పటికీ సమగ్ర చట్టం తీసుకురాలేదని పేర్కొన్నారు. కార్మికుల శ్రమపై రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఆధారపడుతున్నప్పటికీ, వారి జీవన భద్రతపై తగిన శ్రద్ధ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

**భవన నిర్మాణ కార్మికుల నిధుల మళ్లింపు:**

రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు ఉండగా, సెస్ రూపంలో సమకూరిన రూ.6 వేల కోట్లను కార్మికుల సంక్షేమానికి వినియోగించకుండా గత ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా ఇతర శాఖలకు మళ్లించిందని ఆరోపించారు. సీఎస్సీకి రూ.500 కోట్లు, ఇన్సూరెన్స్ సంస్థలకు రూ.346 కోట్లు చెల్లించి భవన నిర్మాణ కార్మికులకు తీరని అన్యాయం చేశారని విమర్శించారు.

**హమాలీ, ట్రాన్స్‌పోర్టు కార్మికులకు భద్రత అవసరం:** రాష్ట్రంలో ఉన్న 7 లక్షల మంది హమాలీ కార్మికులకు రక్షణ, ప్రమాద, ఆరోగ్య బీమా సౌకర్యాలు కల్పించాలని, అలాగే 25 లక్షల మంది ట్రాన్స్‌పోర్టు కార్మికులకు మేలు చేసే విధాన నిర్ణయాలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

**లేబర్ కోడ్‌ల అమలుపై అసెంబ్లీ తీర్మానం చేయాలి:**

కార్మికులకు ఉరితాళ్లుగా మారిన నాలుగు లేబర్ కోడ్‌లను రాష్ట్రంలో అమలు చేయవద్దని స్పష్టం చేస్తూ, ఆ విషయమై రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని ఎద్దు నాగేష్ యాదవ్ డిమాండ్ చేశారు. కార్మికులకు నిజమైన సామాజిక భద్రత కల్పించినప్పుడే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని ఆయన అన్నారు.

## అభివృద్ధి చేయడం మాటల్లో కాదు
# చేతల్లో చూపిస్తా...

● మాదారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చిలకమారి వెంకటయ్య




**పరిగి.మేజర్ న్యూస్ (డిసెంబర్ 14).**

గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని మాటలు చెప్పడమే కాదు చేతల్లో చేసి చూపిస్తానని పదవి ఆశతో కాకుండా ప్రజాసేవ చేయాలన్న లక్ష్యంతో పంచాయతీ ఎన్నికల లో సర్పంచ్ స్థానానికి పోటీ చేస్తున్నానని మీ అందరి ఆశీర్వాదం కావాలని గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ మద్దతుతో బరిలో నిలిచిన మాదారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి, మాజీ సర్పంచ్ చికలమారి వెంకటయ్య అన్నారు. ఆదివారం గ్రామంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. గడపగడపకు వెళ్లి ఓటర్లను కలుసుకొని తనకు మద్దతు ఇవ్వవలసిందిగా అభ్యర్థించారు. తనను సర్పంచ్‌గా " గెలిపిస్తే అభివృద్ధి చేసే చూపిస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా బరిలో నిలిచిన తనను సర్పంచిగా గెలిపించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశాడు. ఎమ్మెల్యే టిఆర్ఆర్ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. ప్రతిపక్ష నాయకుల మాయమాటలకు మోసపోయి మరోసారి గోస పడవద్దు అని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## అంగరంగ వైభవంగా జరిగిన
# అయ్యప్ప స్వామి మహా పడి పూజ

● తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో సాగిన పూజ ● పెద్ద ఎత్తున హాజరైన స్వాములు, పార్టీ నేతలు, తదితరులు



అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు.

తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 14)తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నాడు తాండూరు లో జరిగిన అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమం అంగ రంగా వైభావంగా జరిగింది. పట్టణం లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో జరిగిన ఈ మహా పడి పూజ కార్యక్రమం లో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తో పాటు ఆయన సతీమణి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ మహా పడి పూజలో పెద్ద సంఖ్యలో స్వాములు, తదితరులు పాల్గొన్నారు ఉదయం నుండి సాయంత్రం వరకు ఈ దేవాలయం ప్రాంతం అంతా స్వామి వారి సంకీర్తనలు, భజనలు, నృత్యలు, భక్తుల అట పాటలతో దద్దరిల్లీ పోహింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు దార సింగ్, బాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, ఉత్తమ్ చందు, నర్సిములుతో పాటు తాండూరు టౌన్. మరియు నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన నేతలు, అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.



# శేరిగూడలో సర్పంచ్ అభ్యర్థి నివేదిత ఇంద్రసేనారెడ్డి ఘనవిజయం...

శంకర్పల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 14) శంకరపల్లి మండలంలోని 14న నిర్వహించిన సర్పంచ్ ఎన్నికలలో శేరిగూడ గ్రామంలో సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. సర్పంచ్ ఎన్నికలో అభ్యర్థి నివేదిత ఇంద్రసేనారెడ్డి తన ప్రత్యర్థి పై 21 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. తన ప్యానల్ లో 8 మంది వార్డు సభ్యులకు గాను ఐదు మంది వార్డు సభ్యులు గెలుపొందారు. ఈ సందర్భంగా సర్పంచ్ నివేదిత ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ తనకు సర్పంచ్గా అవకాశం ఇచ్చిన శేరిగూడ గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. తమపై నమ్మకం ఉంచి సర్పంచ్ అవకాశం ఇచ్చినందుకు గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. తన విజయానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రశాంతంగా ముగిసిన పంచాయితీ ఎన్నికలు





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 14) రెండవ విడత ఆమన గల్లు మండ లంలో ఆదివారం నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఆమనగల్లు మండలంలో 13 గ్రామ పంచాయతీలకు గాను కోనాపూర్ సర్పంచ్ స్థానం ఏకగ్రీవం కాగా 12 పంచాయతీలకు నిర్వహించిన ఎన్నికలలో 14,712 మంది ఓటర్ల కు గాను 13,272 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అందులో 6,715 మంది పురుషులు, 6,562 మంది మహిళలు ఓటు వేయగా మండలంలో 90.21 శాతం ఓట్లు పోలైనట్లు జిల్లా ఎన్నికల అసిస్టెంట్ అధికారిని, ఎంపీడీవో కుసుమ మాధురి తెలిపారు. ఎన్నికలలో కోనాపూర్ గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన బెల్లంకొండ శ్రీలత తన స్వగ్రామంలో ఓటు హక్కును వినియోగించుకుంది. ఆకుతోటపల్లి లో 90 ఏండ్ల వృద్ధురాలు కర్ర సహాయంతో పోలింగ్ కేంద్రాన్ని చేరుకొని తన ఓటు హక్కును వినియోగించుకుంది. మండలంలోని సమస్యాత్మక గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రామ్ నుంతల గ్రామపంచాయతీ ఎన్నికల్లో గ్రామానికి చెందిన ట్రాన్స్ జెండర్ కోకిల తన ఓటు హక్కును వినియోగించుకుంది.





# గుట్టంపల్లి సర్పంచ్గా గెలుపొందిన సీనియర్ పాత్రికేయులు ఈ రని జంగయ్య

- మనము ప్రజలకు సేవ చేస్తే ప్రజల దీవెనలు ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉంటాయి
- తనలో సంకల్ప బలం కలిగి ఉంటే ఏపనైనా సాధ్యమే సర్పంచ్ జంగయ్య
- సర్పంచ్ ఈ రని జంగయ్య ను మొన్న ఎమ్మెల్యే శంకర్ సన్మానించారు
- మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, కాంగ్రెస్ నాయకులు



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( డి శం బర్:14): మండల పరిధిలోని గుట్టం పల్లి గ్రామ సీనియర్ పాత్రికేయులు ఈ రని జంగయ్య పాత్రికేయ వృత్తిలో ఉంటు గ్రామములో నిరుపేదలకు నిత్యం సేవలు అందించిన నని జంగయ్య తెలిపారు. ఉమ్మడి మండలం లో ఈ రని బాలమ్మ ( ఎం పి పి) గా ఉన్నప్పటి నుండి ఇప్పటి వరకు ప్రజలకు సేవ చేస్తూనే ఉన్నా నని జంగయ్య తెలిపారు. ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తివేత వల్ల నాకు అవకాశం వచ్చిందని ఆయన తెలిపారు. ఈ ఎన్నికలలో గ్రామప్రజ లు ఆదరణతో నన్ను సర్పంచ్ గా అత్యధిక మెజారిటీ తో గెలిపించారు అని ఆయన తెలిపారు. నాకు ఓటు వేసి న ప్రతిఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# చేవెళ్ల మండలంలో గెలుపొందిన సర్పంచులు

ఈనెల 20న ప్రమాణ స్వీకారం చేయనున్న కొత్త సర్పంచులు



చేవెళ్ల, మేజర్న్యూస్(డిసెంబర్ 14) ః చేవెళ్ల మండలంలో 25గ్రామపంచాయతీలు ఉండగా మీర్జగూడ సర్పంచ్ పర్వేద సుష్మామల్లేష్, చన్వెల్లి సర్పంచ్లుగా ప్రభాకర్రెడ్డిలు ఏకగ్రీవం అయ్యారు. 23 గ్రామ పంచాయతీలకు ఆదివారం ఎన్నికలు జరిగాయి. మధ్యాహ్నం ఓట్ల లెక్కింపు కొనసాగింది. అల్లవాడ సర్పంచ్గా జుట్టు లావణ్యయాదయ్య, అంతారం సర్పంచ్గా జుట్టు రామస్వామి,ఆలూర్ సర్పంచ్గా కౌలంపేట భాగ్యశేఖర్గౌడ్, బస్తేపూర్ సర్పంచ్గా లక్ష్మిప్రవీణ్, దేవరంపల్లి సర్పంచ్గా బచ్చంగారి మనీలనరహారిరెడ్డి, ఈర్లపల్లి సర్పంచ్గా ముత్తంగి లావణ్యారాజశేఖర్, గొల్లగూడ సర్పంచ్గా చెవుల నిర్మలనర్సింలు, గుండాల సర్పంచ్గా నక్క బుచ్చిరెడ్డి, హస్తేపూర్ సర్పంచ్గా జ్యోతిభూపాల్,కమ్మెట సర్పంచ్గా ముంఢ్రిగా పద్మాకృష్ణాగౌడ్, ఖానాపూర్ సర్పంచ్గా గజ్జగాని సింధూరవెంకటేశ్, కౌకుంట్ల సర్పంచ్గా బార్లపల్లి మల్లారెడ్డి, కుమ్మెర సర్పంచ్గా చెన్నోళ్ల అనురాధ అశోక్, ముడిమ్యాల సర్పంచ్గా గౌడిచర్ల శ్రీనివాస్, నాంచేరి సర్పంచ్గా పూలుమామిడి ఆశోక్, న్యాలట సర్పంచ్గా బుచ్చయ్య, రావులపల్లి సర్పంచ్గా గోటూరి రాంచెంద్రయ్య, రేగడిఘనాపూర్ సర్పంచ్గా తిప్పని మాధవిరాంరెడ్డి, సింగప్పగూడ సర్పంచ్గా ఇటికెపల్లి రవి, తల్లారం సర్పంచ్గా కావలి లక్ష్మిప్రసన్నశేఖర్, తంగడపల్లి సర్పంచ్గా పామెన రాములు, ఎన్కేపల్లి సర్పంచ్గా మహిపాల్రెడ్డిలు సర్పంచ్లుగా గెలుపొందారు.

# శంకర్పల్లి మండలంలో ప్రశాంతంగా ముగిసిన సర్పంచ్ ఎన్నికలు

- రెండు చోట్ల చిన్న చిన్న అవాంఛనీయ సంఘటనలు -మండలంలో 86% పోలింగ్





శంకర్పల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 14) శంకర్పల్లి మండలంలో ఆదివారం నాడు సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. మండలంలో 86% పోలింగ్ జరిగింది. మండలంలోని మహాలింగాపురం, కొండకల్, మోకిల తండా, శేరిగూడ లలో ఎన్నికల కౌంటింగ్ పూర్తయ్యే వరకు ఉత్కంఠ నెలకొంది. శేరిగూడ గ్రామంలో ఒక వ్యక్తి దొంగ ఓటు వేయడానికి వచ్చారని నేపథంతో గ్రామస్తులు, అభ్యర్థులు కొద్దిసేపు కౌంటింగ్ హాలు వద్ద గందరగోళం నిర్వహించారు. ఏసిపి రమణ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకోవడంతో అక్కడ పరిస్థితి సద్దుమణిగింది. మోకిలలో ఉప సర్పంచ్ గా కావలి మాధవిని ను 6 మంది వార్డు సభ్యులు ఎన్నుకోగా, ప్రత్యర్థి సభ్యులు నిరాకరించడంతో కొద్దిసేపు కౌంటింగ్ హాల్ వద్ద గందరగోళం జరిగింది. డిసిపి గౌతమ్, ఎసిపి రమణ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని పర్యవేక్షించారు. చివరకు ఉప సర్పంచ్ గా కావలి మాధవిని ప్రకటించారు. ఇప్పటికే రెండు గ్రామ పంచాయతీలకు ఏకగ్రీవం కాగా మండలంలో 22 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు కాగా 14 కాంగ్రెస్ కు సంబంధించిన సర్పంచ్ అభ్యర్థులు గెలవగా, 6 మంది టీఆర్ఎస్ అభ్యర్థులు, ఇద్దరు ఇండిపెండెంట్ అభ్యర్థులు గెలుపొందారు

# స్థానిక ఎన్నికల్లో విజయకేతనం ఎగరాలి

బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



అబ్దుల్లాపూర్ మెట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 14): మండల పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికలలో విజయకేతనం ఎగరవేయాలని బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా మండల పరిధిలోని బండ రావిరాల గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ... మండల పరిధిలో ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించుకొని విజయకేతనం ఎగరవేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొత్త కిషన్ గౌడ్, వంగేటి లక్ష్మా రెడ్డి, విట్టల్ రెడ్డి రెడ్డి, పూజారి చక్రవర్తి, ఈదమ్మల బలరాం, మొలుగు దానేష్ , కవాడి దయాకర్ రెడ్డి, సర్పంచ్ అభ్యర్థి కందికంటి విజయ్ కుమార్, వార్డు అభ్యర్థులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అలీ కోల్తానాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తాం

నూతన గ్రామ సర్పంచ్ రవి నాయక్



శంషాబాద్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 14) : శంషాబాద్ మండల పరిధిలోని అలీ కోల్తాండ గ్రామం అభివృద్ధిని అద్భుతంగా తీసి దిద్దుతానని నూతనంగా నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ రవి నాయక్ అన్నారు. నా గెలుపుకు సహకరించిన అలీ కోల్ తండా గ్రామ ప్రజలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలోని ప్రతి పౌరుడు నా సహోదరుడు వారి అభివృద్ధి కోసం నేను సాయి శక్తుల ప్రయత్నిస్తానని ఈ సందర్భంగా రవి నాయక్ అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో అద్భుతంగా అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది దాంట్లో భాగంగానే ఎమ్మెల్యేని ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో అల్లికలుతాండకు అధిక మొత్తంలో నిధులు తీసుకొచ్చి మెరుగైన అభివృద్ధిని సాధిస్తామని రవి నాయక్ అన్నారు.

# సింగప్పగూడలో సర్పంచ్ రవి అనుచరులపై దాడి

చేవెళ్ల, మేజర్న్యూస్(డిసెంబర్ 14) ః చేవెళ్ల మండలంలో రెండవ విడత జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సింగప్పగూడ గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. సింగప్పగూడ సర్పంచ్ అభ్యర్థులుగా ఇటికెపల్లి రవి, ఎండీ అలీ పోటీ చేశారు. ఫలితాల నేపథ్యంలో ఇటికెపల్లి రవి ప్రత్యర్థి అలీపై గెలుపొందడంతో జీర్ణించుకోలేక అలీ బయట నుంచి కొంతమందిని తీసుకువచ్చి రవి అనుచరులపై దాడికి పాల్పడ్డాడు. అయుధాలతో తమపై దాడికి పాల్పడ్డారని బాధితులు తెలిపారు. ఈ ఘటనలో పలువురు గాయపడగా చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిర్వహించారు. బాధితులు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# అభివృద్ధి చేసే వారికి పట్టం కట్టండి...

- ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా..
- బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి.
- సర్పంచ్ అభ్యర్థి మెరుగు శ్రీలత పాండు



**పూడూర్ మేజర్ న్యూస్, (డిసెంబర్ 14):** దేవనోని గూడా గ్రామం అభివృద్ధి చెందాలంటే బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి మెరుగు శ్రీలత పాండు కోరారు. ఆదివారం మండల పరిధిలోని దేవనోని గూడా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ పెద్దల సహకారంతో గ్రామాన్ని అని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధి కొరకు పని చేస్తానని తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందేలా చూస్తానని అన్నారు. నిస్వార్థంతో ప్రజలకు సేవ చేస్తూ గ్రామ అభివృద్ధికి తోడ్పడతారని తెలిపారు. ఈనెల 17న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో తమ బ్యాటు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

**సర్పంచ్‌గా గెలిపిస్తే..**

గ్రామపంచాయతీ ఏర్పడి ఏడు సంవత్సరాలు గడిచిన ఇప్పటివరకు పర్మినెంట్ గ్రామపంచాయతీ భవనం లేదు,కావున గ్రామపంచాయతీ బిల్డింగ్ ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు.గేటు నుంచి గ్రామం వరకు రోడ్డు కిరువైపులా లైట్లు ఏర్పాటు చేస్తానని అన్నారు.అధిక వర్షాల కారణంగా ఎగువ నుండి గ్రామానికి వర్షపు నీరు గ్రామంలోకి వస్తుంది కావున గేటు నుంచి రోడ్డు కిరువైపులా సైడ్ డ్రైన్ కాలువ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులకు,పాఠశాలకు మౌలిక వసతులు కల్పిస్తానని అన్నారు. గ్రామంలోని విద్యార్థుల బంగారు భవిష్యత్తు కొరకు కాంపిటీషన్ ఎగ్జామ్ ప్రిపేర్ అయ్యే యువకుల కొరకు గ్రంథాలయం ఏర్పాటు చేస్తానని అన్నారు. యువకులకు క్రీడల కిట్లు అందజేస్తానని తెలిపారు.గ్రామ ప్రజలందరికీ సురక్షిత మంచి నీటి సౌకర్యం కొరకు వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తానని భరోసా కల్పించారు. నేరాల నియంత్రణ కొరకు సీసీ కెమెరాలు చేస్తామని తెలిపారు. రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.గ్రామ ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఆరు నెలలకోసారి హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు.గ్రామంలోని ప్రధాన వీధుల వద్ద ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేస్తానని సూచిం చారు.ఉన్నత చదువులు చదవ డానికి ఇబ్బంది ఉన్న విద్యార్థులకు అండగా నిలుస్తామని భరోసా కల్పించారు.ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందే విధంగా చొరవ చూపుతానని అన్నారు. నిస్వార్థంగా సేవ చేయడానికి రాజకీయాల్లోనికి వచ్చానని గ్రామ పెద్దల సహకారంతో గ్రామాన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు.ఈ నెల 17న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు.



## డోనర్ పుల్లగూర లావణ్య-శ్రీనివాస్ సహకారంతో

## శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో గుడి పైకప్పుకు శంకుస్థాపన





**కీసర,మేజర్ న్యూస్ (డిసెంబర్,14):**

..చీర్యాల్ గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో గుడి పైకప్పు నిర్మాణానికి సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమం ఆదివారం ఉదయం 7 గంటలకు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమం రామాలయ కమిటీ చైర్మన్ మామిడి పాపిరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.గుడి పైకప్పు నిర్మాణాన్ని డోనర్ పుల్లగూర లావణ్య-శ్రీనివాస్ దంపతులు రూ. 3 లక్షల వ్యయంతో చేపట్టడం విశేషం. వేద మంత్రోచ్చారణలతో ముహూర్త కార్యక్రమం నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రామాలయ కమిటీ చైర్మన్ మామిడి పాపిరెడ్డి మాట్లాడుతూ,.. శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం చీర్యాల్ గ్రామ ప్రజలకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తోందని తెలిపారు. భక్తుల సహకారంతో ఆలయ అభివృద్ధి పనులు నిరంతరంగా కొనసాగుతున్నాయని, గుడి పైకప్పు శంకుస్థాపనతో మరో కీలక దశ పూర్తయినట్లు పేర్కొన్నారు. ఈ పవిత్ర కార్యానికి సహకరించిన డోనర్ పుల్లగూర లావణ్య%-%శ్రీనివాస్ దంపతులు అభినందనీయులని అన్నారు. భవిష్యత్తులో ఆలయాన్ని మరింత వైభవంగా అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు రామాలయ కమిటీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో చీర్యాల్ గ్రామ పెద్దలు, మాజీ జడ్పీటీసీ బెస్త వెంకటేష్, మాజీ సర్పంచ్ పద్మనాభం,మాజీ ఉప సర్పంచ్ జిల్లాల తిరుమల్ రెడ్డి, కోలా సత్యనారాయణలతో పాటు ఆలయ కమిటీ సభ్యులు బోడ శ్రీనివాసరావు, సింగిరెడ్డి హనుమంత్ రెడ్డి, వనం దాస్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అందరి సమక్షంలో శంకుస్థాపన ముహూర్తం విజయవంతంగా పూర్తికాగా, ఆలయ అభివృద్ధికి సహకరించిన దాతలకు మరియు పాల్గొన్న గ్రామ పెద్దలకు ఆలయ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## గ్రామాల అభివృద్దే ధ్యేయంగా పని చేయండి

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి




**కొడంగల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 14):** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన నూతన సర్పంచ్‌లు గ్రామాల అభివృద్దే ధ్యేయంగా పని చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి అన్నారు. కొడంగల్ నియోజకవర్గంలోని కొడంగల్, దౌల్తాబాద్, బొంరాస్‌పేట్, దుద్యాల్ మండలాల్లోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఆదివారం కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో తిరుపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సర్పంచ్‌లను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొడంగల్ ప్రాంతాన్ని అన్నీ రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కోట్లాది రూపాయలు నిధులు మంజూర్ చేస్తూ ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నారన్నారు. పార్టీలకతీతంగా ప్రతీ ఒక్కరూ కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉంటూ

# చదువుపై దృష్టి పెట్టాలి

తల్లిదండ్రుల సమావేశంలో ప్రిన్సిపాల్ డివీ.నరేశ్‌రాజ్



**కొడంగల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 14):**

విద్యార్థులు సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి పెట్టాలని ప్రిన్సిపాల్ డివీ.నరేశ్‌రాజ్ అన్నారు. ఆదివారం కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో విద్యార్థి తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. విద్య మానవ వికాసానికి, సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. విద్యార్థులు పెద్దల పట్ల గౌరవం, క్రమశిక్షణతో ఉంటూ సమయపాలనతో పాఠశాలకు హాజరు కావాలని కోరారు. ప్రతీ రోజు తమ పిల్లలను తల్లిదండ్రులు గమనించాలని తెలిపారు. విద్యార్థులు పరీక్షల్లో మంచి మార్కులు సాధించేందుకు తల్లిదండ్రులు బాధ్యత వహించాలన్నారు. పాఠశాలలో నిర్వహించిన అసైన్‌మెంట్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రగతి పత్రాలు, ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు డి.లక్ష్మి వెంకటయ్య, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు మల్లీశ్వరీ, అరుణ, సరోజ, సంగీత, కేశవులు, నాజ్నీన్, మల్లికార్జున్, ప్రభాకర్, మెహరాజ్, సునీత, నాగేంద్రమ్మ, శకుంతల, వేదవతి పాల్గొన్నారు.

## సీనియర్ నేత విఠల్ రెడ్డిని కలిసిన పెద్దేముల్ బిఆర్ఎస్ పార్టీ నేతలు

- కొత్త సర్పంచ్ నర్సింహులు తోపాటు ఆ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్,తదితరులు కలిశారు
- వారిని అభినందించిన విఠల్ రెడ్డి



తాండూరు మేజర్ న్యూస్(డిసెంబర్ 14):

తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండల కేంద్రానికి చెందిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్ డివై.నర్సింహులు,పెద్దేముల్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ తోపాటు పలువురు నేతలు తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి తండ్రి ఐన విఠల్ రెడ్డిని కలిశారు.తాండూరు పట్టణంలోని రోహిత్ రెడ్డి నివాసంలో కలిశారు.పెద్దేముల్ మండలంలోని అతి పెద్ద గ్రామ పంచాయితీ ఐన మండల కేంద్రమైన పెద్దేముల్‌లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఐన డివై.నర్సింహులు అత్యధిక మెజారిటీతో గెలుపొందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడైన శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నూతన సర్పంచ్ తోపాటు పలువురు నేతలు విఠల్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా వారిని విఠల్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నేతలైన పట్లోళ్ల నర్సింహులు,వీరేందర్ రెడ్డి,మారేపల్లి వెంకట్ రెడ్డి,శ్రీనివాస్ చారి,తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్లు మండలంలో సర్పంచ్ విజేతలు


శంకర్ కొండ తండా సర్పంచ్ మంగ్లీ రాములు


మేడిగడ్డ తాండా సర్పంచ్ రాజేశ్వరి


కొత్త కుంట తండా సర్పంచ్ పత్యానాయక్


సీతారాం నగర్ తండా సర్పంచ్ బి సరిత


చింతలపల్లి సర్పంచ్ కొప్పు యాదయ్య


చెన్నంపల్లి సర్పంచ్ ప్రశాంతి

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 14) ఆమనగల్లు మండలంలోని 13 గ్రామ పంచాయతీలకు గాను కోనాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా బెల్లంకొండ శ్రీలత ఏకగ్రీవంగా ఎన్నికైనది. మిగిలిన 12 గ్రామపంచాయతీలకు ఆదివారం రెండో విడత ఎన్నికలు నిర్వహించారు. మండలంలోని ఆకుతోటపల్లి సర్పంచ్ గా నరేందర్ రెడ్డి (ఇండిపెండెంట్), పోలేపల్లి సర్పంచ్ గా వెంకటయ్య (ఇండిపెండెంట్), చింతలపల్లి సర్పంచ్ గా కొప్పు యాదయ్య (టిడిపి), కొత్త కుంట తండా సర్పంచ్ గా కె. పత్య నాయక్ (బిజెపి), మంగళపల్లి సర్పంచ్ గా మౌనిక (బిజెపి, బిఆర్ఎస్), మేడిగడ్డ సర్పంచ్ గా రాజేశ్వరి (కాంగ్రెస్), చెన్నంపల్లి సర్పంచ్ గా ప్రశాంతి (కాంగ్రెస్), రామ్ నుంతల సర్పంచ్ గా శ్రీను నాయక్ (బిఆర్ఎస్), శెట్టిపల్లి సర్పంచిగా తెల్లమల్ల జంగమ్మ (బిఆర్ఎస్, బిజెపి), సింగం పల్లి సర్పంచ్ గా సత్యనారాయణ (బిఆర్ఎస్), శంకర్ కొండ తండా సర్పంచ్ గా మంగ్లీ రాములు (కాంగ్రెస్), ఎన్నికయ్యారు. సర్పంచ్ లుగా ఎన్నికైనట్లు ప్రకటించిన అనంతరం ఆయా గ్రామాలలో ఘనంగా విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.


రామునుంతల సర్పంచ్ శ్రీను నాయక్


శెట్టిపల్లి సర్పంచ్ తెల్లమల్ల జంగమ్మ


సింగంపల్లి సర్పంచ్ సత్యం


పోలేపల్లి సర్పంచ్ వెంకటయ్య


మంగళపల్లి సర్పంచ్ మౌనిక


ఆకుతోటపల్లి సర్పంచ్ నరేందర్ రెడ్డి



## పూడూరు పేరుతో జీహెచ్ఎంసీ డివిజన్ వార్డు ఏర్పాటు చేయాలి

**- ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి, - వజ్రేశ్ యాదవ్‌లకు పూడూరు గ్రామస్తుల వినతి**



మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్, 14): పూడూరు పేరుతో జీహెచ్ఎంసీ డివిజన్ వార్డును ఏర్పాటు చేయాలని పూడూరు గ్రామస్తులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వజ్రేశ్ యాదవ్‌లను వేర్వేరుగా వారి నివాసాల్లో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, మేడ్చల్ మున్సిపాలిటీని రెండు డివిజన్లుగా విభజిస్తూ మేడ్చల్, కిష్టాపూర్ పేర్లతో వార్డులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం గెజిట్ విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే కిష్టాపూర్ పేరుతో డివిజన్ వార్డును ఏర్పాటు చేయడంపై తమకు అభ్యంతరం ఉందని స్పష్టం చేశారు.

పూడూరు గ్రామానికి సుమారు 3,500 ఎకరాల రెవెన్యూ భూముల విస్తీర్ణం ఉందని, గ్రామంలో 4,200 మంది ఓటర్లు నివసిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా 14 గ్రామాలకు కేంద్రంగా ఆదర్శ రైతు సేవా సహకార సంఘం కొనసాగుతుందని పేర్కొన్నారు. గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పల్లె దవాఖాన, వెటర్నరీ ఆసుపత్రి, పోస్టాఫీస్, గ్రంథాలయం, సముచిత సదుపాయాలతో కూడిన వార్డు కార్యాలయం ఉన్నాయని వివరించారు.

పూడూరు గ్రామంతో పోల్చితే కిష్టాపూర్‌లో ఓటర్ల సంఖ్య తక్కువగా ఉండటంతో పాటు రెవెన్యూ విస్తీర్ణం కూడా పూడూరు కన్నా తక్కువేనని తెలిపారు. కిష్టాపూర్ మేడ్చల్‌కు అనుబంధ గ్రామంగా మాత్రమే కొనసాగుతూ వచ్చిందని పేర్కొంటూ, పూడూరు పేరుతోనే జీహెచ్ఎంసీ డివిజన్ వార్డును ఏర్పాటు చేయాలని వారు గట్టిగా డిమాండ్ చేశారు.

ఈ వినతి పత్రం అందజేసిన వారిలో మాజీ సర్పంచ్ నాలబాపని నర్సింహారెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు సింగరేణి పోచయ్య, నీరుడి రఘు, మాజీ సొసైటీ డైరెక్టర్ శేఖర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ తాళ్ళ జనార్ధన్ రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు తుపాకుల కృష్ణతో పాటు గ్రామస్తులు పుట్నాల నర్సింహ, భాస్కర్ రెడ్డి, అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## శబరిమల పాదయాత్ర అయ్యప్పస్వాములకు సన్మానం



కందుకూరు,మేజర్‌న్యూస్(డిసెంబర్ 14): అయ్యప్ప మాలధారణ వేసుకున్న అయ్యప్పస్వాములు మహాపాదయాత్రగా బయలు దేరి వచ్చారు.మండలంలోని దెబ్బడగూడ గ్రామానికి చెందిన 5 మంది అయ్యప్ప మాలధారణ వేసి శబరిమలకు పాదయాత్ర పూర్తి చేసుకుని తిరిగివచ్చారు. ఆదివారం గ్రామంలోని సన్నిదానంలోగురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములను శాలువాతో సన్మానించారు.హరిహర పుత్రుని అయ్యప్ప స్వామిదీవెలను ఉండాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో స్వాములు పాల్గొన్నారు.

## మండలంలో ప్రశాంతంగా గ్రామపంచాయతి ఎన్నికల పోలింగ్

**★కడ్తాల్, మైసిగండి, ఎక్వాయిపల్లి, ముద్విన్‌లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించిన శంషాబాద్ డిసిపి రాజేష్**

కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 14): కడ్తాల్ మండలంలోని కడ్తాల్, మైసిగండి, ఎక్వాయిపల్లి, ముద్విన్ పోలింగ్ కేంద్రాలను ఆదివారం శంషాబాద్ డిసిపి రాజేష్ సందర్శించారు. ఈసందర్భంగా కడ్తాల్ సి.ఐ గంగాధర్, ఎస్.ఐలతో కలిసి ఆయన పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు, భద్రతాచర్యలను పరిశీలించి పలు సూచనలు చేశారు. మండలంలో చెదురుమదురు ఘటనలు మినహా గ్రామపంచాయతి ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.



## మైసిగండి సర్పంచ్‌గా జఠావత్ ప్రేమజవహర్‌లాల్ నాయక్ ఘన విజయం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 14): తెలంగాణ 2వ సాధారణ ఎన్నికల రెండో విడత పోలింగ్‌లో భాగంగా ఆదివారం కడ్తాల్ మండలంలో నిర్వహించిన గ్రామ పంచాయతి ఎన్నికల్లో మైసిగండి సర్పంచ్‌గా కాంగ్రెస్ బలపర్చిన జఠావత్ ప్రేమజవహర్‌లాల్ నాయక్ ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా ప్రేమజవహర్‌లాల్ నాయక్ మాట్లాడుతూ తన విజయం ప్రజావిజయమన్నారు. తన గెలుపుకు కారణమైన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మైసిగండి గ్రామపంచాయతి ప్రజలు, బలపర్చిన కాంగ్రెస్ నాయకులందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ హాయంలో మైసిగండిని పాలకవర్గం, ప్రజలు, నాయకులతో కలిసి అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.

## తెలంగాణ హైకోర్టు న్యాయవాదిగా గాలిగల్ల సాయిబాబా ప్రమాణస్వీకారం...

**జర్నలిస్టు నుంచి న్యాయవాదిగా ప్రయాణం యువత, పేదలకు ఉచిత న్యాయ సేవలే లక్ష్యం**

కీసర,మేజర్ న్యూస్:జర్నలిస్టుగా ప్రయాణం మొదలుపెట్టి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయవాదిగా ప్రమాణ స్వీకారం చేశాడు కీసర మండలం జిహెచ్ఎంసి డివిజన్ 1 యాద్గార్ పల్లి గ్రామస్తులు గాలి గల సాయిబాబా. మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లా కీసర మండలం జిహెచ్ఎంసీ కీసర నంబర్ 1 డివిజన్, యాద్గార్పల్లి గ్రామస్తుడు గాలిగల్ల సాయిబాబా. ప్రజల పక్షాన, సమస్యల పరిష్కారం కోసం జర్నలిస్ట్ గా ఎంతో కృషిచేసిన సాయిబాబా చదువుపై ఆసక్తితో న్యాయవాదిగా ఎదిగారు. రాష్ట్ర హై కోర్టు న్యాయవాదిగా బాధ్యతలు స్వీకరించిన సాయిబాబా ను కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, యువత శాలువాతో ఘనంగా సత్కరించారు. గాలిగల్ల కృష్ణ, సుమిత్రల పుత్రుడైన గాలిగల్ల సాయిబాబా ఈ సందర్భంగా మాట్లాడుతూ,... ప్రతి అడుగులో తన ఎదుగుదలకు స్ఫూర్తినిచ్చిన భారత రాజ్యంగా నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ కి ఈ స్థాయికి చేర్చిన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు భావోద్వేగంతో సాయిబాబా కృతజ్ఞతలు తెలిపారు. తన విద్యాభ్యాసంలో మార్గనిర్దేశం చేసిన గురువులకు, కష్ట సమయంలో అండగా నిలిచిన మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. న్యాయవాదిగా యువతకు, అణగారిన వర్గాలకు, పేద ప్రజలకు న్యాయం జరిగేలా తన వృత్తిని నిర్వహిస్తానని, అవసరమైన చోట ఉచిత న్యాయ సేవలు అందిస్తానని ఆయన స్పష్టం చేశారు. జర్నలిస్టుగా పనిచేసిన కాలంలో ప్రభుత్వ భూముల పరిరక్షణలో కీలక పాత్ర పోషించడం, పేదలకు అన్యాయం జరిగినచోట అండగా నిలవడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. రాష్ట్రంలోని పలు ప్రజా సమస్యలపై తన వంతు క్రియాశీలకంగా పనిచేసే అవకాశం లభించడం తన అదృష్టమని పేర్కొన్నారు. "రిపోర్టర్‌గా మొదలైన నా జీవన ప్రయాణం ఈరోజు తెలంగాణ హైకోర్టు న్యాయవాదిగా ప్రమాణస్వీకారం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.



## అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా...

**- కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గండు యశోద వెంకటేష్**



పరిగి. మేజర్ న్యూస్ (డిసెంబర్ 14). తనకు ఒకసారి సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా నిలిపి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని పరిగి మండలంలోని రాపోలు గ్రామ సర్పంచ్ స్థానానికి కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేస్తోన్న సర్పంచ్ అభ్యర్థి గండు యశోద వెంకటేష్ అన్నారు. ఆదివారం గ్రామంలో ఇంటింటి ప్రచారం చేపట్టి తనను ఆదరించి ఆశీర్వదించి ఓటు వేసి సర్పంచ్ గా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు తెలిసిన వ్యక్తిగా తనను గెలిపిస్తే గ్రావ న్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. ప్రజల సమస్య తెలుసుకుంటు వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఒక్కసారి అవకాశం కల్పించి గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు. స్థానిక ఎమ్మెల్యే టీఆర్ఆర్ సహకారంతో గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాన్నారు. ఈ ఎనికల్లో గ్రామ ప్రజలు మద్దతు తెలుపుతూ 17న జరిగే పంచాయతీ ఎన్నికల్లో బ్యాట్ గుర్తు కు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా...

**● బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి...**

**● సర్పంచ్ అభ్యర్థి ఎన్కెపల్లి నర్సింలు**

**పూడూర్ మేజర్ న్యూస్,(డిసెంబర్ 14):** సోమన్గుర్తి గ్రామం అభివృద్ధి చెందాలంటే బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి ఎన్కెపల్లి నర్సింహులు పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని సోమన్గుర్తి గ్రామంలో తన మద్దతుదారులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక్క అవకాశం ఇచ్చి సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు.ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి సేవ చేస్తారని తెలిపారు. గ్రామ పెద్దల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని సూచించారు.శక్తి వంచన లేకుండా గ్రామ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. సర్పంచ్‌గా నన్ను గెలిపించండి..

**అభ్యర్థి నర్సింలు..**

వీధి దీపాలు తాగునీరు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిసి రోడ్ పనులు చేపడతామని అన్నారు.గ్రామంలోని ప్రధాన కూడలిలో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. శివాలయం పురాతన గుండాన్ని తిరిగి పునరుద్ధరిస్తామని భరోసా కల్పించారు.కమ్యూనిటీ హాల్ భవనం,మహిళా సంఘాల భవనం నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు.విద్యార్థుల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని గ్రామంలో లైబ్రరీ ఏర్పాటు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.పాఠశాలల అభివృద్ధికి



విద్యార్థులకు మౌలిక వసతులు కల్పిస్తానని తెలిపారు.గ్రామంలో ఏ సమస్య ఏ సమస్య ఉన్న సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు.

గ్రామ పెద్దల సహకారంతో గ్రామాన్ని ముందుండి నడిపిస్తానని సూచించారు.మెయిన్ రోడ్డు నుండి గ్రామం వరకు రోడ్డు కిరివైపులా సోలార్ లైట్లు వీరు దీపాలు ఏర్పాటు చేస్తామని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందేలా చూస్తానని తెలిపారు. ఈ నెల 17న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో తమ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంధ్య భాస్కర్ రెడ్డి నాయకులు నవాజ్ రెడ్డి వెంకటయ్య గ్రామ పెద్దలు యువజన సంఘాల సభ్యులు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నాగారంపై జిహెచ్ఎంసీ అన్యాయం

**● మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి ● 70 వేల జనాభాకు ఒక్క డివిజన్ ప్రజా ప్రయోజనాలకు విఘాతం ● కొత్త ప్రాంతాలకు ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీలు ఇవ్వాలి**

**కీసర, మేజర్ న్యూస్ :**

అభివృద్ధి దశలో ఉన్న మున్సిపాలిటీలలో నాగారం మున్సిపాలిటీ ఒకటని, సంవత్సరానికి దాదాపు రూ.60 కోట్ల ఆర్థిక బడ్జెట్ కలిగిన నాగారంలో గత సంవత్సరం బోగారం వరకు మరికొన్ని గ్రామాలను మున్సిపల్ పరిధిలో చేర్చినట్లు నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్, భారతీయ జనతా పార్టీ నాయకులు కౌకుంట్ల చంద్రారెడ్డి తెలిపారు. దాదాపు 70 వేల జనాభా ఉన్న నాగారం మున్సిపాలిటీని జిహెచ్ఎంసీలో కలిపి ఒక్క డివిజన్‌గా గుర్తించడం అన్యాయమని ఆయన ఆదివారం స్పష్టం చేశారు.

కొత్తగా చేరిన గ్రామాలను అభివృద్ధి చేయాలంటే డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధి దీపాలు వంటి కీలక మౌలిక సదుపాయాలు అవసరమని, అయితే విస్తీర్ణ పరంగా 15 కిలోమీటర్లకు పైగా ఉన్న ఈ ప్రాంతాన్ని ఒక్క డివిజన్ పరిధిలో సమర్థవంతంగా అభివృద్ధి చేయడం సాధ్యం కాదని పేర్కొన్నారు. జిహెచ్ఎంసీకి రూ.300 కోట్లు కేటాయిస్తే, అందులో తమ ప్రాంతానికి కేవలం రూ.1 కోటి మాత్రమే అందుతుందన్న వాస్తవాన్ని గుర్తు చేశారు.



వ్యవసాయ ఆధారిత బోగారం గ్రామాన్ని, వాణిజ్య కేంద్రాలైన అబిడ్స్–అమీర్‌పేట్ ప్రాంతాలతో, కనీస మౌలిక వసతులు లేని గోధుమకుంటను, విలాసవంతమైన జూబ్లీహిల్స్%–%బంజారాహిల్స్‌తో సమానంగా ఒకే జిహెచ్ఎంసీ పరిధిలోకి తీసుకురావడం పరిపాలన పరంగా సాధ్యమా అని ఆయన ప్రశ్నించారు. ఇంతటి ప్రాంతీయ, ఆర్థిక వ్యత్యాసాలను ప్రభుత్వం ఎలా భర్తీ చేస్తుందో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

గతంలో 150 కార్పొరేటర్ స్థానాలు, 680 కిలోమీటర్ల పరిధి ఉన్న జిహెచ్ఎంసీని ఏకంగా దాదాపు 2600 కిలోమీటర్ల పరిధికి, 300 కార్పొరేటర్ స్థానాలకు విస్తరించడం కాంగ్రెస్ పార్టీ తుగ్లక్ నిర్ణయాలకు నిదర్శనమని విమర్శించారు. కొత్తగా జిహెచ్ఎంసీలో చేరిన ప్రాంతాలకు 20 వేల నుంచి 25 వేల లోపు జనాభా ఉండేలా డివిజన్లు ఏర్పాటు చేసి, వాటి అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీలు ప్రకటించాలని డిమాండ్ చేస్తూ, ఈ అంశంపై భారతీయ జనతా పార్టీ తరఫున నిరంతరం పోరాటం చేస్తామని కౌకుంట్ల చంద్రారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# రూప్ ఖాన్ పెట్‌ను ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తా....

**కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి హరిజన్ రజనీ అశోక్..**



రూప్ ఖాన్ పెట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి హరిజన్ రజనీ అశోక్



ప్రచారంలో ఓటును అభ్యర్థిస్తున్న సర్పంచ్ అభ్యర్థి హరిజన్ రజనీ అశోక్.

పరిగి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 14). అభివృద్ధిలో మండలంలోనే రూప్ ఖాన్ పెట్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఈ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి తనకు సర్పంచిగా అవకాశం కల్పించాలని రూప్ ఖాన్ పెట్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ మద్దతుతో బరిలో నిలిచిన హరిజన్ రజనీ అశోక్ గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో తనను సర్పంచ్ గా గెలిపిస్తే రూప్ ఖాన్ పెట్ గ్రామాన్ని ఎమ్మెల్యే టిఆర్ఆర్ సహకారంతో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఆదివారం గ్రామంలో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రతి గడపగడపకు వెళ్లి ఓటర్లను కలుసుకొని గ్రామ అభివృద్ధి కోసం ఎన్నికల్లో తనకు సర్పంచిగా అవకాశం కల్పించవలసిందిగా విన్నవించారు. తనను సర్పంచ్ గా గెలిపిస్తే చేపట్టబోయే అభివృద్ధి పనులను ఓటర్లకు వివరించి మద్దతును కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి రాజకీయాలకు అతీతంగా అందజేయడమే తన లక్ష్యమని అన్నారు .గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఇతరుల మాయమాటలకు మోసపోకుండా నిస్వార్థంగా సేవ చేసేందుకు ముందుకు వచ్చిన తనకు అండగా నిలవాల్సిందిగా ఆమె ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని తనకు మద్దతునిచ్చి ఈ నెల 17 న జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల్లో భారీ మెజార్టీ తో గెలిపించవలసిందిగా హరిజన్ రజనీ అశోక్ గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఓటు హక్కును రక్షించడం కాంగ్రెస్ లక్ష్యం

**● సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 14):** ప్రతి ఓటు పవిత్రతతో పాటు ఓటు హక్కును కాపాడటం కాంగ్రెస్ పార్టీ ప్రధాన ధ్యేయమని పోచారం మున్సిపాలిటీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఓటు చోరీకి వ్యతిరేకంగా పార్టీ చేపట్టిన ఉద్యమం రాష్ట్రవ్యాప్తంగా ఉధృతంగా కొనసాగుతున్న క్రమంలో, డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ఆదేశాలతో జీహెచ్ఎంసీ ఎల్‌బీనగర్ జోన్ పరిధిలోని పోచారం సర్కిల్‌లో సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 8 వేల మంది నుంచి సంతకాలను సేకరించి అధ్యక్షుడికి అందజేశారు. ఈ మేరకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిన స్టాప్ ఓటు చోరీ ఉద్యమంలో భాగంగా ఈ కార్యక్రమం జరిగిందని, ప్రతి ఓటు పవిత్రమైనదని, ఓటు హక్కును కాపాడటం మనందరి బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి మెట్టు గణేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు బద్రి హేమంత్, బద్దం నరసింహారెడ్డి, విజయరెడ్డి, తిరుమల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌గా గెలిపించండి సమస్యలు పరిష్కరిస్తా...

**● రూప్ ఖాన్ పెట్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గాలిగుడెం అంజలమ్మ రాంచందర్....**



పరిగి. మేజర్ న్యూస్ (డిసెంబర్ 14) ఓటు వేసి ఆదరించి సర్పంచ్‌గా గెలిపిస్తే రూప్ ఖాన్ పెట్ గ్రామంలో నెల కొన్న సమస్యలను పరిష్కరిస్తాన ని బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గాలిగుడెం అంజలమ్మ రాంచందర్ అన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపి స్తానని అన్నారు. ఆదివారం గ్రామంలో తన మద్ద తుదారులతో కలిసి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామంలో నెలకొన్న వివిధ సమస్యలు పరిష్కరించేందుకు శక్తి వంచన లేకుండా కృషిచేస్తా నని అన్నారు. గ్రామ అభివృద్ధికి నిస్వార్థంగా సేవ చేసే భాగ్యంకల్పించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. గ్రామంలో మౌలికసదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు. ఆదరించి ఓటు వేసి గెలిపిస్తే గ్రామ రూపురేఖలు మారుస్తానని అన్నారు. ఈ నెల 17 తేదీన జరిగే పంచాయతీ ఎన్నికల్లో కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతి రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



దౌల్తాబాద్ మేజర్ న్యూస్. స్థానిక సంస్థ ఎన్నికల్లో చెల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌గా రోజు రమేష్ గెలుపొందిన సందర్భంగా కొడంగల్ లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతిరెడ్డిని కలిశారు. సర్పంచ్‌గా గెలుపొందిన రోజా రమేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్. సర్పంచ్ రోజా రమేష్.మాజీ రైతు సమన్వయ జిల్లా మెంబర్ మల్లేష్.మాజీ సర్పంచ్ శరణయ్య.వార్డ్ మెంబెర్ కోలుమాల శ్యామప్ప. ఏబీఎన్ రిపోర్టర్ హన్మంతు.గడ్డం రాములు.మాజీ ఉప్ప సర్పంచ్ హన్మప్ప.యు దేవేందర్.యు జగదీష్.కె రాజు.కె రమేష్.తదితరులు పాల్గొన్నారు.

సూర్య
10
సోమవారం
15 డిసెంబర్ 2025

## ఎస్‌పిఎస్ హై స్కూల్‌లో ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: కొంపల్లి లోని ఎస్‌పిఎస్ హై స్కూల్లో సిల్వర్ జూబ్లీ సందర్భంగా వార్షికోత్సవం 'సంకల్ప్ 2025' ను ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పాఠశాల కట్టుబాటును స్పష్టంగా చాటింది. పాఠశాల ప్రాంగణం క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ మరియు యువత ఉత్సాహంతో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. వేడుకలు నాలుగు హౌస్‌ల విద్యార్థుల అద్భుతమైన మార్చ్‌పాస్ట్‌తో ప్రారంభమయ్యాయి. అనంతరం సంప్రదాయ దీప ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకకు వైస్ ప్రెసిడెంట్ %డ% డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ సాయిలేష్ సంపతి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి దీపిక సంపతి, హెడ్ మిస్ట్రెస్ శ్రీమతి వై. శారద హాజరై కార్యక్రమానికి విశిష్టత చేకూర్చారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయిలేష్ సంపతి మాట్లాడుతూ, "'సంకల్ప్' అంటే దృఢ సంకల్పం. ఈ రోజు మా విద్యార్థులు తమ ఉత్సాహభరితమైన పాల్గొనడంవల్ల ఆ సంకల్పాన్ని సాకారం చేశారు. క్రమశిక్షణ, విలువలు మరియు మానవ ఉత్తమతను పెంపొందిస్తూ ఎస్‌పిఎస్ హై స్కూల్ యువ మనసులకు నిరంతరం ప్రేరణనిస్తోంది" అని తెలిపారు.

# రౌడీ షీటర్ దారుణ హత్య



జల్‌పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 14):అనేక హత్య కేసులలో నిందితుడిగా ఉన్న ఓ రౌడీ షీటర్ దారుణ హత్యకు గురయ్యాడు. ఈ ఘటన శనివారం రాత్రి పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వాది ఏ ముస్తఫా ప్రాంతంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం,షాహీన్ నగర్ గ్రీన్ సిటీ, వాది ఏ సాలేహీన్ ప్రాంతానికి చెందిన షేక్ ఫరీద్ తమ్ముడు షేక్ అమీర్(32) కూలి పని చేసుకుంటూ తన కుటుంబంతో కలిసి రాజేంద్రనగర్ లో నివసిస్తున్నాడు. గతంలో అతనిపై అనేక హత్య కేసులలో నిందితుడిగా ఉండి జైలుకు వెళ్లి తిరిగి వచ్చాడు. రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ లో అతనిపై రౌడీషీట్ ఉన్నందున, అతనికి పూచికత్తు తీసుకొని, స్థానికంగా ఉండవద్దని పోలీసులు హెచ్చరించారు. దీంతో అమీర్ ఈనెల 13న మధ్యాహ్నం సుమారు 2గంటలకు షాహీనగర్ లో ఉంటున్న అతని సోదరుడు షేక్ ఫరీద్ ఇంటికి వచ్చి, తాను రాజస్థాన్ లోని అజ్మీర్ దర్గాకు వెళ్లి అక్కడ సుమారు రెండు నెలలు ఉంటానని, తనకు డబ్బు అవసరమని అతని సోదరుడు షేక్ ఫరీద్ కి చెప్పాడు. అతని సోదరుడు డబ్బు సర్దుబాటు చేస్తానని అతనికి హామీ ఇచ్చాడు. సాయంత్రం 6గంటల సమయంలో అమీర్ ఇంటికి వెళుతున్నాను అని తన సోదరుడు షేక్ ఫరీద్ కి చెప్పి, తన స్నేహితులు సయ్యద్ అమన్, హుస్సేన్ తో కలిసి అక్కడినుండి వెళ్లిపోయాడు. అనంతరం రాత్రి సుమారు 10గంటలకు, షేక్ ఫరీదుద్దీన్ సోదరుడు అమీర్ తన స్నేహితుడు అమన్ తో కలిసి వాదియే ముస్తఫా లోని నహది హోటల్ సమీపంలో బైక్ పై ఉండగా, ముసుగులు ధరించి ఉన్న గుర్తు తెలియని వ్యక్తులు బైక్ లపై వచ్చి అతని స్నేహితుడు అమన్ ను పక్కకు నెట్టివేసి అమీర్ ను విచక్షణరహితంగా కత్తులతో పొడిచారు. అతని వీపుపై ఐదు కత్తిపోట్లు, కడుపుపై ఒక కత్తిపోటు గాయాలు అయ్యాయి. రక్తపు మడుగులో పడి ఉన్న అమీర్ ను వెంటనే అతని స్నేహితులు ఒక ఆటోలో చంద్రాయణ గుట్టలోని బగోబన్ ఆసుపత్రికి తీసుకెళ్లారు, ఆ తర్వాత షాలీ బండలోని ప్రిన్సెస్ ఇస్రా ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం అతన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలిస్తుండగా అమీర్ మార్గమధ్యంలోనే మరణించాడు. కాబట్టి చట్ట ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అమీర్ సోదరుడు షేక్ ఫరీద్ పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసుకున్నారు.

## బండరావిరాలలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఉద్యమకారులు



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( డిసెంబర్ 14 ) : గ్రామ సర్పంచ్ ఎన్నికలో భాగంగా ఆదివారం అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని బండరావిరాల గ్రామంలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి,టీయూఎఫ్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి బంగారు నర్సింహాకు మద్దతుగా ఆదివారం రంగారెడ్డి జిల్లా ఉద్యమకారుల ఫోరం సభ్యులు ముమ్మరంగా ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జెనిగె విష్ణువర్ధన్ , ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కన్వీనర్ నక్క జంగయ్య గౌడ్, సీనియర్ ఉద్యమకారు కారుదు మాజీ ఎంపీటీసీ నల్ల ప్రభాకర్, బంగారు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పల్గుట్టలో ఘనంగా హనుమాన్ జయంతి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 14) : చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని పల్గుట్ట వార్డులో హనుమాన్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిపారు. ఉదయం నుంచి వార్డులో హనుమాన్ పల్లకి సేవా నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షులు, మాజీసర్పంచ్ జనార్దన్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ బుచ్చిరెడ్డి, అన్నదాన ప్రభు శ్రీనివాస్‌రెడ్డి, సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ నర్సింలు, శ్రీనివాస్‌గౌడ్, రాంరెడ్డి, గోపాల్‌రెడ్డి, వాసుదేవ్‌రెడ్డి, బోజిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, మల్లారెడ్డి, కార్తీక్‌రెడ్డి, శివకుమార్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, గ్రామస్తులు ఉన్నారు.

## ఒక్క ఓటుతో నక్క బుచ్చిరెడ్డి గెలుపు

### -ఉత్కంఠగా సాగిన గుండాల ఎన్నిక



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 14) : రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం గుండాల గ్రామంలో నక్క బుచ్చిరెడ్డి, కాంత్‌రెడ్డి మధ్య హోరాహోరీ పోటీ నెలకొంది. ఓట్ల లెక్కింపు ఉత్కంఠగా సాగింది. ఒక్క ఓటుతో గెలుపొందినట్లు తేలడంతో సమీప ప్రత్యర్థి రీకౌటింగ్ చేయాలని చెప్పడంతో అధికారులు మరోసారి అధికారులు ఓట్ల లెక్కింపు చేపట్టగా ఉత్కంఠగా సాగి 1ఓటుతో సమీప ప్రత్యర్థిపై నక్క బుచ్చిరెడ్డి విజయం సాధించారు. గ్రామస్తులు, కుటుంబ సభ్యుల్లో ఆనందం వెల్లివిరుస్తుంది. రంగులు చల్లుకుంటూ.... స్వీట్లు పంచుకుంటూ సంబురాలు చేసుకున్నారు. గుండాల ఎన్నిక ఎంతో ఉత్కంఠగా ఓట్ల లెక్కింపు జరిగింది.

## ప్రశాంతంగా ముగిసిన 2వ విడత పోలింగ్

### -చేవెళ్ల మండలంలో 83.11శాతం పోలింగ్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 14) : గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో విడత పోలింగ్ చేవెళ్ల మండలంలో ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. మండలంలో 83.11శాతం పోలింగ్ నమోదైంది. ఓటర్లు ఉదయం నుంచి ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉత్సాహం చూపారు. పోలింగ్ కేంద్రాల్లోకి ఓటర్లను సెల్‌ఫోన్లు ఎట్టి పరిస్థితుల్లో తీసుకురాకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



## తెలుగు రాష్ట్రాల్లో పెరుగుతున్న ఆంప్యూటేషన్ (కాళ్ల తొలగింపు)!

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: మన దేశంలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే రెండు తెలుగు రాష్ట్రాల్లో మధుమేహ బాధితులు ఎక్కువగా ఉన్నారని, వీరికి కాళ్లలో పుళ్లు పడినా నొప్పి తెలియకపోవడంతో అవి తీవ్రమై.. చివరకు కాళ్లు తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని వైద్య నిపుణులు తెలిపారు. ప్రతి నలుగురు మధుమేహ బాధితుల్లో ఒకరికి ఈ తరహా సమస్య వస్తోందన్నారు. ముందుగా గుర్తించగలిగితే వాస్కులర్ చికిత్సలతో కాళ్లను కాపాడుకునే అవకాశం ఉంటుందని కిమ్స్ ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ వాస్కులర్, ఎండోవాస్కులర్ సర్జన్ డాక్టర్ వెంకటేష్ బొల్లినేని తెలిపారు. అన్ని విభాగాలకు చెందిన వైద్యుల సమన్వయంతో మధుమేహ బాధితుల కాళ్లను తొలగించాల్సిన అవసరం లేకుండా కాపాడుకోవచ్చని ఆయన చెప్పారు. ఈ అంశంపై ఆస్పత్రి ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన కంటిన్యువస్ మెడికల్ ఎడ్యుకేషన్ (సీఎంఈ) సదస్సులో ఆయన ప్రధాన వక్తగా మాట్లాడారు. హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన సుమారు 200 మంది వైద్యులు ఇందులో పాల్గొన్నారు. వీరిలో ప్రధానంగా వాస్కులర్ సర్జన్లు, ప్లాస్టిక్ సర్జన్లు, పోడియాట్రిస్టులు (పాదాల నిపుణులు), జనరల్ సర్జన్లు, ఎండోక్రినాలజిస్టులు, ఇంటర్నల్ మెడిసిన్ నిపుణులు, ఇన్ఫెక్షువస్ డిసీజ్ స్పెషలిస్టులు ఉన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేష్ బొల్లినేని బృందం మాట్లాడుతూ, "చికిత్సా పద్ధతిని ప్రామాణీకరించడం ద్వారా మధుమేహ బాధితులలో కాళ్ల తొలగింపును నివారించడం, తగ్గించడమే ఈ సదస్సు ప్రధాన లక్ష్యం. ఇందుకోసం ముప్పును ముందుగా గుర్తించడం, వాస్కులర్ చికిత్సలు చేయడం, ఇన్ఫెక్షన్లను నియంత్రించడం, గాయాలు, మృదు కణజాలాలకు చికిత్సలు అందించడం, దీర్ఘకాలం పాటు పాదాల సంరక్షణ ఎలా చేసుకోవాలో మధుమేహ బాధితులకు చెప్పడం లాంటివి చాలా ముఖ్యం. దేశంలో ఇతర ప్రాంతాల కంటే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో మధుమేహం చాలా ఎక్కువమందికి ఉంటోంది. దానివల్ల కాళ్ల తొలగింపు ముప్పు కూడా ఇక్కడే ఎక్కువగా కనిపిస్తోంది. మధుమేహం ఉన్న ప్రతి నలుగురిలో తమ జీవితకాలంలో ఎప్పుడో ఒకసారి ఒకరికి కాళ్లలో పుళ్లు ఏర్పడతాయి. అయితే, వారికి స్పర్శ అంతగా తెలియకపోవడంతో ఆ విషయాన్ని గుర్తించరు. దీనివల్ల పుళ్లు ఉన్న ప్రతి ముగ్గురిలో ఒకరికి కాళ్లు తొలగించాల్సి వస్తోంది. అందువల్ల కేవలం మధుమేహ నియంత్రణకే వైద్యులు పరిమితం కాకుండా.. సమగ్ర చికిత్సలు చేయాల్సిన అవసరం ఉంది. అత్యాధునిక ఊండ్ కేర్ విధానాలు పాటించాలి. అలాగే ఇన్ఫెక్షన్లను నియంత్రించాలి. మధుమేహ బాధితుల కాళ్లను కాపాడటంతో వాస్కులర్ సర్జరీ, ఎండోక్రినాలజీ, ప్లాస్టిక్ సర్జరీ, ఆర్థోపెడిక్స్ విభాగాలు సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుంది. గతం కంటే ఇప్పుడు ఎండోవాస్కులర్ విధానాలు, ఆధునిక రీకన్‌స్ట్రక్టివ్ టెక్నిక్‌లు, డెర్మల్ సబ్‌స్టిట్యూట్లు రావడంతో చికిత్స ఫలితాలు మెరుగుపడుతున్నాయి. చాలా కేసుల్లో చివరి దశకు చేరుకున్న తర్వాతే రోగులు వైద్యులను సంప్రదించడం పెద్ద సవాలుగా మారుతోంది" అని తెలిపారు. ప్లాస్టిక్ సర్జన్ డా. శరత్ చంద్రరెడ్డి ఆయన బృందం మాట్లాడుతూ మధుమేహం ఉన్నవారు కాళ్ల ఆరోగ్యంపై ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని, చిన్న గాయం కనిపించిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని పలువురు ఇతర వైద్య నిపుణులు సూచించారు. ముందస్తు స్క్రీనింగ్, సరైన అవగాహనతో చాలావరకు కాళ్ల తొలగింపులను నివారించవచ్చని వారు స్పష్టం చేశారు.

# చిలకమరి వెంకటయ్యను భారీ మెజారిటీతో గెలిపించాలి

### పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్





పరిగి. మేజర్ న్యూస్ (డిసెంబర్ 14). మాదారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ సర్పంచ్ చిలకమ్రి వెంకటయ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం పరిగి మండల పరిధిలోని మాదారం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... గ్రామ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. గ్రామ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నారని గ్రామంలో ఏ సమస్య ఉన్న పరిష్కరించేందుకు కృషి చేస్తామన్న. ప్రజా ప్రభుత్వం చేపట్టిన పథకాలను క్షేత్రస్థాయిలో అమలు జరుగుతున్నాయన్నారు. మీరందరూ ఆశీర్వదించి వెంకటయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని కలిసిన ఇముడాపూర్ బీఆర్ఎస్ నాయకులు



దౌల్తాబాద్ మేజర్ న్యూస్:
స్థానిక సంస్థ ఎన్నికల్లో బీఆర్ఎస్ సర్పంచ్‌గా 36 ఓట్ల మెజార్టీతో సర్పంచిగా వెంకటయ్య గెలుపొందిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి హైదరాబాద్‌లో వారి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సర్పంచ్ వెంకటయ్యను శాలువాతో సన్మానించి అభినందించారు. గ్రామాల్లో బీఆర్ఎస్ రోజురోజుకు బలోపేతం అవుతుందన్నారు. కెసిఆర్ చేసిన సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రజలు గెలిపించారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కోట్ల మహిపాల్.సర్పంచ్ వెంకటయ్య .మాజీ వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ నర్సింలు.యువ నాయకులు విష్ణు.రవి. సాయిలు. కిష్టాప్ప.వివిధ గ్రామల బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా...

### బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి, మాజీ సర్పంచ్ బోయిని రాములు...



పరిగి. మేజర్ న్యూస్ (డిసెంబర్ 14). తనకు మరోసారి సర్పంచ్‌గా అవకా శం కల్పిస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామ ంగా నిలిపి గ్రామాన్ని అభివృద్ధి చేస్తాన ని మాదారం గ్రామ సర్పంచ్ స్థానానికి బిఆర్ ఎస్ మద్దతుతో పోటీ చేస్తోన్న మాజీ సర్పంచ్ బోయిని రాములు అన్నారు. ఆదివారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి తనను ఆద రించి ఆశీర్వదించి ఓటు వేసి సర్పంచ్‌గా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించా రు. గ్రామంలో నెలకొన్న సమస్యలు తెలిసిన వ్యక్తిగా తనను గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. ప్రతినిత్యం ప్రజలతో ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గ్రామ ప్రజలు మరొక్కసారి అవకాశం కల్పించి గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఎన్నికల్లో తనకు కత్తెర గుర్తు కేటాయించారని ఈ నెల 17న జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల్లో కత్తెర గుర్తు కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## గ్రామానికి సేవ చేసే భాగ్యం కల్పించండి..

### బర్కత్ పల్లి గ్రామ బిఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భ్రమరాంబ విశ్వనాథ్



భ్రమరాంబ విశ్వనాథ్. బర్కత్ పల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి

పరిగి. మేజర్ న్యూస్ (డిసెంబర్ 14). ఆదరించిఓట్లేసి గెలిపిస్తే అందుబాటులో ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని బిఆర్ ఎస్ పార్టీ బలపరిచిన బర్కత్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి భ్రమరాంబ విశ్వనాథ్ అన్నారు. ఆదివారం బర్కత్ పల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.., గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఆదరించి ఓటువేసి గెలిపిస్తే బర్కత్ పల్లి గ్రామ రూపురేఖలు మారుస్తారని అన్నారు.

గ్రామంలోని నిరుపేద ప్రజలే తమ కుటుంబంగా భావించి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, ఎలాంటి కష్టానైనా ముందుండి పరిష్కరిస్తానని అన్నారు. గ్రామంలోని సమస్యలు పరిష్కరించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని మహిళలు, యువకులు,గ్రామ పెద్దలు నిండు మనసుతో బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు.

## ఎమ్మెల్యే సహకారంతో బసిరెడ్డి పల్లి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా....

- ప్రజలు ఆశీర్వదించి ఎన్నికలో సర్పంచ్‌గా గెలిపించండి
- కాంగ్రెస్ బలపరిచిన బసిరెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి పల్లవి విజయ్



పరిగి. మేజర్ న్యూస్ (డిసెంబర్ 14): పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్ సహకారం తో బాసిరెడ్డి పల్లి గ్రామాన్ని సమగ్ర అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పల్లవి విజయ్ అన్నారు. ఎన్నికల్లో తనను ఆదరించి ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపించాలని ఆమె గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. బసిరెడ్డి పల్లి గ్రామంలో ఆదివారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. గడప గడపకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లు అడిగారు. సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులను గెలిపిస్తే అభివృద్ధి చెందుతుంద ని వివరించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలన్నింటిని పరిష్కరించేందుకు ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో నెలకొన్న సమస్యలన్నింటికీ పరిష్కారం లభిస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు జరుగుతుందని గ్రామంలోని ప్రతి వ్యక్తి రాజకీయాలు పక్కనపెట్టి గ్రామ అభివృద్ధి కోసం తనను సర్పంచ్‌గా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామం అభివృద్ధి చెందుతున్నారు. సర్పంచ్‌గా ఈ ఎన్నికల్లో తనకు కేటాయించిన కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించి అభివృద్ధికి అండగా నిలవాల్సిందిగా గ్రామ ప్రజలను కోరారు.

## అందరికీ అందుబాటులో ఉంటా....

### బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి, మొగిలి గిద్ద మంజుల శ్రీశైలం



పరిగి. మేజర్ న్యూస్ (డిసెంబర్ 14). బసిరెడ్డి పల్లి గ్రామ సర్పంచ్‌గా ఎన్నికల్లో తనను గెలిపిస్తే ప్రజలకు ఐదుసంత్సరాలు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని బిఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి, మొగిలి గిద్ద మంజుల శ్రీశైలం అన్నారు. శనివారం మాదారం గ్రామంలో ఆదివారం గ్రామంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సర్పంచ్ గా గెలిపిస్తే ఐదు సంవత్సరాలు ప్రజలకు అందు బాటులో ఉంటానని ప్రజలకు హామి ఇచ్చారు. గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఓటర్లకు హామి ఇచ్చారు. సీసీరోడ్లు, సీసీ కెమెరాల ఏర్పాటు, డ్రైనేజీల నిర్మాణానికి తనవంతు కృషిచేస్తానని, గ్రామాభివృద్ధికి నిరం తరంగా కృషిచేస్తానని పేదల సంక్షేమం కోసం కృషిచేస్తానని అన్నారు. గ్రామంలోని పారి శుధ్య నివారణ, క్లీన్ అండ్ గ్రీన్‌కు ప్రాధాన్యత ఇస్తానని అన్నారు.

## సర్పంచ్‌గా గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా...

- కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చాకలి మహేష్ కుమార్



పరిగి.మేజర్ న్యూస్ (డిసెంబర్ 14). జాఫర్ పల్లి గ్రామ అభివృద్ధి కోసం గ్రామంలోని ప్రజలందరూ ఆదరించి సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని జాఫర్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి చాకలి మహేష్ కుమార్ అన్నారు. గ్రామంలో నెలకొ న్న వివిధ సమస్యలు పరిష్కరించేందుకు శక్తి వంచన లేకుండా కృషిచేస్తానని అన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా గ్రామంలో అనేక సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. సర్పంచ్‌గా ఆదరిస్తే గ్రామ సర్వతోముగా అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అంతే కాకుండా నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరు చేయించే బాధ్యత తీసుకుంటానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు నిరుపేదలకు వచ్చే విధంగా చూస్తానని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. గ్రామంలోని ప్రతి సమస్యను తెలుసుకున్న వ్యక్తిగా నన్ను ఆదరించి గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు .గ్రామ అభివృద్ధికి నిస్వార్థంగా సేవ చేసే భాగ్యం కల్పించాలని ఓటర్లను విజ్ఞప్తిచేశారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి పారదర్శకంగా అందిస్తానని అన్నారు. ఆదరించి ఓటు వేసి గెలిపిస్తే జాఫర్ పల్లి గ్రామ రూపురేఖలు మారుస్తానని అన్నారు.

## తెనుగుడలో ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (డిసెంబర్, 14):జిహెచ్ఎంసి పరిధిలోని వెంకటాపూర్ తేనుగూడ లోఆదివారం శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. వెంకటాపూర్ మాజీ ఉప సర్పంచ్ కట్ట సత్యనారాయణ గౌడ్ గురు స్వామి 18వ మహా పడిపూజను దర్శన్ గురుస్వామి నిర్వహించారు.18వ పడినట్టు పూర్తి చేసుకున్న కట్ట సత్యనారాయణ గౌడ్ గురుస్వామికి మంత్రదండంను అందించారు. స్వామియే శరణం అయ్యప్ప.. శరణంశరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో తేనుగూడ మార్మోగింది. ఈ మహపడిపూజ మహోత్స వానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు.

